నవశక్తి

Vol. 1, no. 6

(Jan. 19, 1938)

రాజమండ్రి, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 6

(Jan. 19, 1938)

Rājamaṇḍri, 1938

Record no. 682


NAVASAKTI **Telugu Weekly**



కార్మిక కర్షకులారా! ఏకమ్ముగండు!!

సాలు చందా 3-0-0 ప్రచురణ: ప్రతిబుధవారం సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం ౧ } రాజమండ్రి 10—1—38 { సంచిక ౬





లెనిన్ - గోర్కీ

లెనిన్ సంచిక

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశము.

బెజవాడ, 14-1-38.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గము ది. 13-1-38 తేదీని బెజవాడలో సమావేశమై యీ క్రింది తీర్మానములను గావించినది.

(1) "నవశక్తి" లో పార్టీ వార్తలన్నియు ప్రకటించబడును. వానిని అఫిషియల్ నోటీసుగా గ్రహించవలయును.

(2) పార్టీ జాయింటు కార్యదర్శియగు శ్రీ కొన్నె లగడ రామలింగయ్యగారిని వీరప్పపాడు భూస్వాములు కూలీలమధ్య పనిచేయుచున్నారనే కోపముతో కొట్టిరి. ఆగస్టును తీవ్రంగా నిరసిస్తు భూస్వాముల దౌర్జన్యానికి నానాటికీ లోనౌతూ ఎక్కువౌతూన్న పట్టుదలలో వ్యవసాయకూలీల సంఘాల నేర్పరుస్తున్న కామ్రేడ్ రామలింగయ్యగారివంటి పార్టీ సభ్యులు అన్ని స్థలాలలోను వ్యవసాయకూలీ సంఘాల నేర్పరచవలసినదిగా పార్టీ హెచ్చరిస్తోంది.

(3) గుంటూరు, బెజవాడపట్నములోను అధికారములోనున్న కాంగ్రెసువాదులు మొన్నటి కాంగ్రెసు ఎన్నికలలో గావించిన అక్రమాలు, అన్యాయాలు నిర్లక్ష్యాలను పార్టీ తీవ్రంగా నిరసిస్తోంది. ఇట్టి చర్యలు కాంగ్రెసు ప్రతిష్ఠను అడుగంట చేయునట్టివిగాన వీటి అన్యాయాలను అక్రమాలను కాంగ్రెసుసభ్యులందరికి తెలియునట్లు పార్టీ సభ్యులు అన్ని జిల్లాలలోను ప్రచారం గావించవలెను.

పి. సుందరయ్య
ప్రధాన కార్యదర్శి.

మార్కాపురం తాలూకా కఱవు

విచారణ సంఘము

ఈ తాలూకాలో కఱవు దేవత భీకరస్వరూపముతో నృత్యము చేయుచున్నది. ఈసంవత్సరం వర్షము సక్రమముగా కురియలేదు. మెట్టపైరులు నాట్లుగా పండలేదు. అనావృష్టి కూడా యీతాలూకాలో హెచ్చు ప్రాంతమును కోల్పోలేదు. కర్నూలు జిల్లాలో కోయిలకుంట్ల, పత్తికొండతాలూకాలు మాత్రమే కరవుగ్రస్తమని పరిగణింపబడెను. మార్కాపురం తాలూకా యెనిమిదేండ్లలో చూచుకొన్నను ఆరేండ్లు తాలూకాలకంటె దీనతాలూకాగా యున్నది. ఈతాలూకా భూమి సేద్యము విశాలమైనప్పటికిని సాగునకు యోగ్యమైనది కాదు. బహువిస్తారమైనది. వర్షములు అధికముగానున్నను రైతుకష్టమునకు ప్రతిఫలం మిక్కిలి స్వల్పము. కనుక మంచికాలములో కూడా రైతులు కరవును యెదుర్కొని అనుభవింపవలసినవారే. ఇక అనావృష్టిచేత పంటలు పండని సంవత్సరమందు కలిగే కఱవును వేరు చెప్పవలెనా? మరి అరుసంవత్సరములనుండి వర్షములేమియే తటస్థించినది. అందుచేత కఱవు దేవతకు పెట్టనికోటయై యున్నది. చెప్పుకొనదగిన గట్టిరైతు వెదకిచూచినా లేడు. ఈ దీనప్రజలు వారి జీవితయాత్రను యెట్లుసాగించుచున్నారా యను సంగతి మనసున కాశ్చర్యము కలించును. అప్పులబాధ మితిమించి తమభూములన్నియు షావుకారులపాలైనవి. ఇప్పుడు కరువున్నదానే సంగతి ప్రభుత్వదృష్టికి గోచరము కాకపోవడము మిక్కిలి విచారకరము. ఈతాలూకాలో ప్రజలు కేవలము అజ్ఞానాంధకార

ములో మునిగియుండుటచేత రైతులు తమకష్టములు స్వయముగా తెలుపుకొనుటగాని వారితరఫున పోటు బడు యోధులుగాని యున్నట్లు గన్పించదు. తాలూకా కాంగ్రెసు కమిటీవారైనను అట్టికొర్కె వహించినట్లు లేదు. కనుక ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ సంఘాధిపత్యమున ఈ విచారణ సంఘమొకటి స్థాపింపబడి తాలూకాయందంతటను పర్యటన మొనర్చుచున్నది. ఈ కమిటీసభ్యులు కందుల ఓబుల్ రెడ్డి, మాసాని పిచ్చిరెడ్డి, యేరువ చెంచిరెడ్డి, పీరారెడ్డిగారలు విచారణానంతరము రిపోర్టు త్వరలోనే వెలువడును.

కందుల ఓబులరెడ్డి
ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ సంఘాధ్యక్షులు

ముక్కామల వ్యవసాయ కూలీల దురవస్థ

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకుతాలూకాలో ముక్కామల గ్రామమునందు రైతులకు కూలీలకు మధ్య జరిగిన సమ్మె తగాదావిషయములో పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసుసంఘమువారొక విచారణకమిటీని వేసిరి. కమిటీవారు ఈ దిగువసూచనను చేసిరి!! రైతులు కూలీలు అన్యోన్యముగానుండుటకు కాంగ్రెసు సంఘాలు, రైతుసంఘాలు ప్రయత్నము చేయవలయుననియు రైతుసంఘాలు కూలీసంఘాలు యేర్పాటుచేసి వారి ప్రతినిధుల సమావేశాలద్వారా వారివారి తగాదాలకు పరిష్కారాన్ని చేయించాలనియు, అట్టిపరిస్థితులు ఏర్పడవలయునంటే యిప్పుడు ఖైదుచేయబడినవారిని విడుదల చేయించాలనియు, రిపోర్టుచేసిరి.

ఆగ్రామములోని రైతులకు కూలీలకు మధ్య రాజీ మును కుదుర్చుటకు ప. గో. జిల్లా కార్యదర్శి గారపాటి సత్యనారాయణ ఆం. రా. రై. సం. అధ్యక్షులు కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు వడ్లపట్ల గంగరాజు M. L. C. గారు, గొట్టుముక్కల వెంకన్న M. L. A. గారు, రాయన శ్రీరామమూర్తిగారు ఆంధ్ర రాష్ట్ర, బెల్లపు ప్రాంతీయక కూలిసంఘాధ్యక్షులు, రాయుడు గంగరాజుగారు ఆదిఆంధ్రసంఘాధ్యక్షులు, వగైరాలు, అగ్రాము దగ్గర, అచటకూలీల, రైతుల సభలో సఖ్యతావసరాన్నిగూర్చి చెప్పి, వారివారిపరిస్థితిలో రాజీగూర్చి ఆలోచించగా వారు ఉభయులు సఖ్యత అంగీకరించవలెనని చెప్పిరి. రైతులు నిర్ణయించిన 18-11-37 తేదీని మరల మాతో వ. గంగరాజు, గొ. వెంకన్న, రా. గంగయ్యవగైరాగార్లు తణుకులో వాయిదాకాడు రాజీప్రయత్నాలు చేయగా ఉభయులు అంగీకరించిరి. జిల్లాకలెక్టరుగారు కూడ ఉభయులు రాజీపడేయెడల గవర్నమెంటు కేసును రద్దుపరచుట కంగీకరింతురని సూచించిరి. అందులపై కలెక్టరుగారి వద్ద ఉభయుల ప్రతినిధులను హాజరుపెట్టగా రైతుల ప్రతినిధులు తామువా ఎదుట అంగీకరించిన రాజీకి అంగీకరింపలేరని జిల్లాకలెక్టరుగారితో చెప్పుటలో రైతులు కూలీలపట్ల చూపుచున్న వైఖరియు సరిగాలేదని తేటతెల్లమగుచున్నది— నాటినుండి నేటివరకు అచ్చటికూలీల దురవస్థలు, పోలీసులవల్ల వారు పడేబాధలు, నానాటికి హెచ్చుచున్నది. ఈ విషయమై, రాష్ట్రకాంగ్రెసుసంఘమువారు, చుట్టుపట్ల గ్రామములందలి రైతులు, వ్యవసాయకూలీలు, దీనినిగూర్చి వెంటనే తమ్మతద్దతినొసంగి కూలీలకు న్యాయము చేకూర్చుటకు పూనుకొనవలయును. లేనిచో రైతు

రైతుఉత్సవదినము.

ఈ నెల 24 వరకు ఋణవిమోచనా వారమును, ది 23 న బీహారు రైతుదినమును జయప్రదముగ జరుపవలెను. రైతుఉద్యమమును బలపర్చవలెను.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

కృష్ణాజిల్లా రైతు సంఘము.

రైతులకు హెచ్చరిక.

మూడవ అఖిలభారత రైతుమహాసభకు ప్రతినిధులను యెన్నుకొనుటకు జనవరి 31 వ తేదీ లోగా రైతులందరూ రైతుసంఘాలలో సభ్యులుగా చేరవలెను. 18 సం॥ దాటిన ప్రతిరైతూ, కౌలుదారు, నాగలిపట్టు వారు కుటుంబములలోని ప్రతిస్త్రీ, పురుషుడూ సభ్యులుగా చేరవచ్చును. సభ్యత్వ రుసుము ఒక అణాకు తగ్గించబడినది.

కాంగ్రెసు యువజన, సామ్యవాద సంఘసభ్యులెల్లరు చేర్పించి రైతు ఉద్యమమునకు తోడ్పడ ప్రార్థన.

సభ్యత్వపు దరఖాస్తు పుస్తకములు బెజవాడలో జిల్లా రైతుసంఘ కార్యాలయమునకు వ్రాసిన పంపబడును.

మండవ సూర్యనారాయణ
ప్రధాన కార్యదర్శి

జమీగ్రామములలో—శిస్తు వసూళ్ళు

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి జమీందారీ గ్రామములు కృష్ణా జిల్లా, సంగమూడి, నీలపూడి, కొమార్లపూడి, మూట్లం, నల్లపాలెం, నిడమర్రు, పోడు, మొదలగు గ్రామములు జమీ విచారణసంఘం గురించి విచారం చేసిరి. జమీ మేనేజరుగారైన కోటయ్యపంతులుగారు పెట్టుచున్న బాధలు చెప్పిరి. వారుచేయుచున్న అక్రమములు, అన్యాయములు రైతులను నిర్మూలనము చేయుచున్నవి. మాట్లం గ్రామములో జమీరైతులను శిస్తులనూ రాబట్టుటకు యిబ్బంది చేసి తానే దార్లను కావలికాయించినాడు. పార్లమెంటు! శిస్తు తీరువాపూర్తి కట్టకపోతే పీలుకేసులని, ఆరైతులు కలెక్టరుగారికి తెలియచెప్పుకున్నారు. జిల్లాకాంగ్రెసువారికి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారికి తెలియచెప్పినారు. ఆరైతులను ప్రత్యేకంగాఅమితబాధలు పెట్టుచున్నారు. చెల్లించినశిస్తులు పాతబాకీలక్రింద జమకట్టుకొనుచున్నారు. నిడమర్రు గ్రామంలో వర్షములు లేనందున పంటలు పండకపోవుటచే, రైతులు జమీందారువారికి జిల్లాకలెక్టరువారికి, రిమిషన్ దరఖాస్తు పెట్టుకున్నారు. వివరములు యీపత్తు ముందు తెలియపరుస్తాను.

భీమవరం
1-7-1938 } ఇట్లు
కృత్తివెంటి వెంకటేశ్వరరావు.

కూలీలసఖ్యతకు ప్రతిబంధకములుగునని రైతులను కూలీలను హెచ్చరించుచున్నాము—

ఇట్లు,
కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి
అం. రా. రై. సం. అధ్యక్షులు
గారపాటి సత్యనారాయణ
ప్రధాన కార్యదర్శి.
ప॥ గో॥ జిల్లా కాంగ్రెసుసంఘం
రాయుడు గంగయ్య
ప॥ గో॥ జిల్లా ఆదిఆంధ్రసంఘాధ్యక్షులు

రష్యా విప్లవ నాయకుడు లెనిన్ ★

లెనిన్ 1870 లో జన్మించి 1924 లో అస్తమించాడు. సామ్రాజ్యవాద యుగంలోను, సోషలిస్టు విప్లవ ప్రారంభదశలోను అంతర్జాతీయ సోషలిస్టు నాయకత్వానికి అధ్యక్ష్యం వహించింది మార్క్సు తరువాత లెనినే. లెనిన్ ద్వితీయ అంతర్జాతీయ పార్టీయొక్క మితవాద నాయకత్వంనుంచి మార్క్సిజం భ్రష్టం గాకుండా కాపాడినాడు. రష్యా బోల్షివిక్ పార్టీని నిర్మించాడు. యుద్ధకాలంలో అంతర్జాతీయ విప్లవం అంటూ ఆక్రోశించాడు. రష్యా విప్లవాన్ని విజయవంతంగా సాగించాడు. ప్రథమ సోవియట్ రిపబ్లిక్‌కు అధ్యక్షుడయాడు. ప్రపంచ శ్రామిక విప్లవ సంఘటన–తృతీయ అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని స్థాపించిన వారిలో ముఖ్యుడు.....

పామిడిదత్తు

లాడిమిర్ ఇల్యిచ్ యుల్యనావ్. లెనిన్‌యొక్క అసలుపేరు. అతను విప్లవదినాలలో పెట్టుకొన్న మారుపేరే లెనిన్. లెనిన్ 1870 ఏప్రియల్ 22 వ తేదీన జన్మించాడు. జన్మస్థలం సింబర్స్కు. దీనిని ఇప్పుడు యుల్యనావెస్కు అంటారు. లెనిన్‌తండ్రి జారుప్రభుత్వంలో ఒక ఉద్యోగి. స్కూల్సుఇనస్పెక్టరు లెనిన్‌కుటుంబం మధ్యతరగతి మేధావులకు చెందుతుంది. కుటుంబం అంతా ప్రసిద్ధిచెందినదే. లెనిన్‌కు ఇద్దరు అక్కచెల్లెంద్రు, నల్గురు సోదరులు ఉన్నారు. అందరూ విప్లవోద్యమంలో ఎంతో కొంత పాటుబడినవారే. ఈయన సోదరి మేరియా యుల్యనావా ఈ మధ్యనే చనిపోయింది. విప్లవభావాలుపరిపక్వదశకు రాక, సంఘంలోని తీవ్రసమస్యల్ని పరిష్కరించడానికి తోచలేక రష్యాలో కొందరు టెర్రరిజం (వ్యక్తిగత హత్యలు) ప్రారంభించారు: అందులో లెనిన్‌సోదరుడు కూడ పాల్గొన్నాడు. 1887లో జారుచక్రవర్తిని చంపడానికి యత్నించారనే నేరంచేత అలక్జాండరును ఉరితీసారు. ఈ విధంగా లెనిన్ కుటుంబమంతా చరిత్రలో ప్రముఖస్థానం ఆక్రమించింది....

లెనిన్‌కు అన్నఅంటే గౌరవమే. కాని అతని భావాలు నచ్చలేదు. నాటి సామాజికఘోర పరిస్థితులు పోవాలంటే నూతనమార్గం కావాలి. వ్యక్తిగతహత్యలుగాక ప్రజాసామాన్య విప్లవం కావాలని లెనిను తలచాడు. దానికి మార్క్సిజమే అనుసరణీయమని తలంచాడు.

1891లో 'లాయరు' పరీక్ష ప్యాసయి కూడాదానిని విడచి పెట్టాడు. 1893 నుండి పూర్తిగా సోషలిస్టు ఉద్యమానికే తన శక్తినంతా ధారపోశాడు. పీటర్సుబర్గులో ఆసంవత్సరమే ప్రవేశించి తీవ్రంగా కృషిచేయసాగాడు. 1894 లో ప్రారంభించిన అతని శ్రమఫలితంగా, కొందరుమార్క్సు అనుచరులతో ఒక పార్టీ స్థాపించగలిగారు. ఆ పార్టీయే సోషల్‌డెమాక్రటిక్ పార్టీ. ఇది 1898 లో స్థాపించబడింది.

జారుప్రభుత్వం ఇతన్ని వదలిపెట్టలేదు. ఇతని వెంట 'పోలీసుకుక్కలు' వెంటాడుతుండేవి. చివరకు 1896 లో శిక్షననుభవించాడు. 1897—1900 సంవత్సరాలమధ్య మన అండమానులకంటె అధ్వాన్నంగా ఉండే సైబేరియాలో ప్రవాసశిక్ష ననుభవించాడు. ప్రవాసంలో ఇతనికి క్రుప్స్కాయా, తోడైనది. ఇద్దరూ సిద్ధాంతాలలోకూడ ఏకీభవించారు. ప్రవాసంలోనే– వివాహం చేసికొన్నారు. లెనిన్‌కు ఈశిశువు క్రొత్తవికావు. ఆతడు 17 ఏండ్ల ప్రాయమునాడే 'కజాన్' యూనివర్సిటీ నుంచి వెళ్ళగొట్టబడినాడు.

ప్రవాసంనుండి బయటికి రాగానే సోషల్‌డెమాక్రటిక్‌పార్టీలో మితవాదులపై ఖడ్గి గ్రహించాడు. వారిపై కత్తికట్టాడు.

పార్టీలోవిభేదాలు అంతటితో అంతరించలేదు. లెనిన్‌పారిస్ లండన్, స్విట్జరులండ్, గెలీషియా మొదలగు పరదేశాలలో సంచారంచేసి, కార్మికులస్థితిగతులను అవగాహనం చేసికొన్నాడు. 1900 ప్రాంతాలలో ఇస్క్రా (కణం) అనే పత్రికను స్థాపించడానికి ప్రోత్సాహ మిచ్చేరు. 1903 లో బ్రస్సెల్స్‌లో జరిగిన సోషల్‌డెమాక్రటిక్ పార్టీని పోలీసులు వెంబడించడంచేత లండన్‌చేరారు. అక్కడ 'ఇస్క్రా' పేపరు నిర్వహణాన్ని గురించి తగాదాలు వచ్చినయి. ఇదే సంవత్సరం సిద్ధాంతాలలో ముఖ్యభేదాలు వచ్చినయి. సోషలిడెమాక్రటిక్ పార్టీ రెండుగా చీలింది. ఒకపక్షం బోల్షవికులు. రెండవవారు మెన్షివిక్కులు. బోల్షివిక్‌లకు నాయకుడు లెనిన్. మెన్షివిక్కుల–బోల్షివిక్కుల తగాదా 1917 వరకు అంతమందలేదు. రష్యావిప్లవంలో చివరకు సరియగు పద్ధతులపైన నడపగల్గినవారు బోల్షివిక్కులూ–బోల్షివిక్ నాయకుడగు లెనిన్ అయ్యారు. 'ఇస్క్రా'పత్రిక నిర్వహణంలో మెజారిటీ మెన్షివిక్కులకు రావడంచేత లెనిన్ ఫార్వర్డు అనే మరొక పత్రిక ప్రారంభించాడు. 1905 లోని రష్యా విప్లవం లెనిన్‌ను ఆకర్షించింది. ఎంతో వ్యయప్రయాసల లోనై రష్యాకువచ్చాడు. కాని 1905 వ విప్లవం ఓడిపోవడంవల్ల 1907 లోనే రష్యాను వీడిపోవలసి వచ్చింది. 1917 విప్లవానికి ముందు మళ్లా రష్యా చేరాడు లెనిన్. కాని అగస్టులో ఫిన్లాండ్‌లో తలదాచుకో వచ్చింది. 1917 నవంబరు విప్లవానికి ముందు ఇంకొకసారి వచ్చాడు. విప్లవంలో పాల్గొన్నాడు; కాని అన్నిరోజులూ–మారువేషంతోనే కాలం గడపవలసి వచ్చింది. 1917 నవంబరు 7 వ తేదీన ప్రభుత్వం వశమయింది. లెనిన్ నూతనప్రభుత్వానికి అధ్యక్షుడయాడు. 1918 జనవరి 14 వ తేదీన లెనినును చంపడానికి ఒకయువతి ప్రయత్నించింది. అతన్ని కాల్చి గాయపఱచింది. కాని లెనిను 'విశ్రాంతి తీసుకోలేదు. పనిచేస్తూనే ఉన్నాడు. 1923 లో తీవ్రవ్యాధికి లోనై 1924 జనవరి 21 వ తేదీన మరణించాడు.

లెనిన్‌ను ధనికులు భూస్వాములు, సామ్రాజ్యవాదులు, మానవహంతకుడని పిలిచారు. కాని లెనిన్ అంటే నేటి ప్రపంచకార్మిక వర్గంఅంతా గౌరవిస్తుంది. లెనిన్ మృతశరీరం ఇంకాఉన్నది. మాస్కోనగరంలో రెడ్‌స్క్వేర్‌లో శాస్త్రజ్ఞులు కాపాడారు. లెనిన్ చనిపోయి ఇప్పటికి 14 ఏండ్లయింది. కాని ఆతన్ని చూడటానికివెళ్లే సంఖ్య తగ్గలేదు. ఇంకా ఆ 'యాత్ర' సాగుతూనేఉంది. అద్దాసుపెట్టెలోని మృతశరీరం చూచినప్పుడు "లెనిన్‌చావలేదు. చావలేదు. అదిగో పెదవులమీదచిరునవ్వు!" అంటూవెళ్లిపోతారు ప్రతివారూ. అంత చక్కగా శాస్త్రవేత్తలు పదిలపఱచారు శవాన్ని.

జార్‌రష్యాను సోవియట్‌రష్యాగ మార్చాడు. ఆరేండ్లు పరిపాలించాడు. లెనిన్‌మరణించాడంటే ఎవరునమ్మతారు! నమ్మలేరు అతడుమృతజీవుడు....

మార్క్సు, ఎంగెల్సు రచనలులాగకాక, లెనిన్‌రచనలన్నీ తీవ్ర రాజకీయ వాతావరణంలో వెలువడ్డాయి. లెనిన్ వ్రాసిన 'కారల్‌మార్క్సు బోధలు' అనే పుస్తకం: 1890—1900 సంవత్సరాలమధ్య రష్యాలోని వివిధ పక్షాలకు హితవుచెప్పింది. అరాచకవాదులూ, వ్యక్తిగతదౌర్జన్య (టెర్రరిస్టు) వాదులూ, ప్రజాస్వామ్యవాదులూ, మితవాదులూ, వీరందిలో నుంచి ఒక సంఘటిత కార్మికవర్గాన్ని లేవదీయాలని లెనిన్ ఆశయం. ఆశయాలను విశదీకరించుతూ 1898 లో 'మన కార్య క్రమం' అనే గ్రంథంవ్రాశాడు. 1900 వ సంవత్సరాన "ఏమిచేయాలి?" అనే గ్రంధం రచించాడు.

మొదట లెనిన్ మొదలైనవారు పనిచేస్తున్న పార్టీకి, సోషడెమాక్రటిక్ పార్టీఅనిపేరు. 1903లో లండన్‌లో ఆపార్టీసమావేశం జరిగింది. దానిలో మితవాదతత్వాలను ఖండిస్తూ సరియైన దృక్పధాన్ని వెల్లడించాడు. పార్టీలో చీలిక ఏర్పడింది. లెనిన్‌తో సహకారంచేసిన అధికసంఖ్యాకులను 'బోల్షివిక్కు' లన్నారు. వీరిసిద్ధాంతమే 'బోల్షివిజం' అంటారు. ఇక అల్పసంఖ్యాకులయిన వారిని 'మెన్షివిక్' లంటారు. లెనిన్ అనుసరించిన బోల్షివిక్ సిద్ధాంతాలే చివరకు విజయం పొందినయి.

'1905 విప్లవం' అనే మరొక గ్రంధాన్ని వ్రాశాడు లెనిన్. దీనిని రాబోయే విప్లవానికి 'రిహార్సల్' అంటాడు. 1907 లో మొదటి విప్లవం ఓడిపోయాక "మెటీరియలిజం అండ్ ఎంప్రిరో-క్రిటిసిజం

లెనిన్ జీవితం

(3 వ పేజీ తరువాయి)

అనే గ్రంథం వ్రాశాడు. ఇది మార్క్సుతత్వ శాస్త్రాన్ని సమర్థిస్తూ వ్రాసినగ్రంథం. మహాయుద్ధకాలంలో, "సోషలిజం—యుద్ధము" "సామ్రాజ్యవాదము" అనే గ్రంథాలువ్రాసి, కార్మిక ఉద్యమంలోని మితవాద ధోరణుల్ని ఖండిస్తున్నాడు. యుద్ధాలకు కారణాలు విపులంగా చర్చించాడు. మార్క్సు, ఎంగెల్సుల రచనలు విశదీకరిస్తూ "స్టేట్ అండ్ రివల్యూషన్" అనేరచన మరొకటి వెలువరించాడు.

1917 లోని రచనలన్నింటిలోనూ, లెనిన్, ఎక్కువ సిద్ధాంతాలకే ప్రాముఖ్యత ఇచ్చాడు." ఇతర దేశాలనుండి ఉత్తరాలు" "మనవిప్లవం—శ్రామికుల (ప్రొలిటారియేట్) కర్తవ్యం" "లెఫ్ట్ వింగ్ ఆఫ్ అక్టోబర్" అనే గ్రంథాలు వ్రాశాడు.

సమ దేశంలోని విప్లవం ముగియగానే, తనదృష్టి ప్రపంచంపైపుకి త్రిప్పాడు లెనిన్. మూడవ అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని స్థాపించడానికి పాటుపడ్డాడు. "ప్రొలిటేరియన్ డిక్టేటర్‌షిప్, కాట్స్కీ— దివెనగేడ్, లెఫ్టువింగ్ కమ్యూనిజం" అనే గ్రంథాలు వ్రాశాడు. పైగ్రంథాలలో, వివిధదేశాల విప్లవపక్షాలను, విప్లవం జయప్రదం కావడానికి ఎత్తుగడలను విశదీకరిస్తాడు. మార్క్సు, ఎంగెల్సుల సిద్ధాంతాలను రష్యావిప్లవానికి జోడించి విపులీకరించిన సిద్ధాంతాలను—వివిధదేశాలలోని పరిస్థితుల సమన్వయించి, లెనిన్ రచించిన సిద్ధాంతాలనే 'లెనినిజం' అంటారు.

లెనిను పరిస్థితుల అవగాహనం చేసికోడంలో ఎంతసూక్ష్మబుద్ధి ఉన్నదో ఈవిషయం తెలియ జేస్తుంది.

"నవంబరు 6....
అబ్బో ! చాలాముందు.
నవంబరు 8....
చాలా ఆలస్యం.
నవంబరు 7....

"ప్రభుత్వం వశపరచుకోడానికి అనాడే సరియైన దినం."

అని అన్నాడు 1917 లో లెనిను.

1917 నవంబరు 7 వ తేదీనే యావత్‌రష్యా సోవియట్ ప్రతినిధులసభ జరుగనున్నది. "8 వ తేదీకి ప్రతినిధులందరూ రారు. కనుక అనాడు విప్లవం లేవదీసి ప్రభుత్వం వశపరచుకోవడం సాధ్యంకాదు. 6 వ తేదీన-పెక్కుమంది పెక్కుత్రోవల చూపించి, ఒకనిర్ధారణకి, త్వరగారాలేరు. 7 వ తేదీనే ప్రభుత్వం హస్తగతంచేసికొని "ఇదిగో అధికారం: ప్రతినిధులారా: దీనితో మీరేంచేస్తారు:" అని ప్రశ్నించుదాం" అన్నాడు లెనిను.

మానవులు ఒకర్ని ఒకరు దోచుకోవటే సంఘాన్ని నిర్మించడానికి కలలుకన్నారు మార్క్సు ఎంగెల్సులు. వారికాలంలో తలలెత్తిన విప్లవం మొగ్గలోనే త్రుంచి వేయబడింది. కాని లెనిన్ విప్లవాన్ని విజయపొందానికి ఎక్కించ గలిగాడు. మానవచరిత్రలో ఎరుగని కార్మిక కర్షకరాజ్యం స్థాపించబడింది. ఈ మహామోధుని జీవితాన్ని రాల్‌ఫాక్స్ తుదివాక్యాలతో ముగింపుదాం. "లెనిను మరణించాడు. లెనిను చిరస్థాయి యగుగాక!"

సోవియట్ రష్యా నూతన చిహ్నం



[ప్రపంచ కార్మికులారా ! ఏకముకండు !!—అనిగంభీరాక్షరాలతో ఈ చిహ్నముపై వ్రాశారు.]

—0—

నవంబరు విప్లవగీతిక

యువకుల్లారా ప్రతివాయానూ ధైర్యంతోటి పోరాడాలి,

★

కూలికోసం కూడుకోసం దేవులాడుతు మేము పోయాం,
బాధలోటి మాడు హృదయాల్ అణగిపోయాయీ;
సత్తువంతా సన్నగిల్లి, అలసిపోయిన హస్తములై,
ఫ్యాక్టరీలా పొగలగొట్టాల్ మబ్బులవంకా పైకి చూచాయీ;
మాడు శోకం మాడు వేదన వెల్లడించే దీన వాక్యాల్,
రాతిగుండెల చీల్చివైచాయీ, స్థబ్ధమంతా భగ్నపడచాయీ.

★

రక్తమోడ్చే శ్రమికజీవుల ప్రేమమూర్తివి ఓ ! లెనిన్ !
పోరు ! పోరాటం !! పోరే !! మా గతి యంటూ,
తెలిసి వచ్చిందీ—! ఓ లెనిన్ ! మాకు తెలిసివచ్చిందీ;
నీవు అంతిమ యుద్ధభూమికి మమ్ము నడిపావూ,
కూలివాళ్ళా విజయహారము మెడను వేశావూ.

★

అజ్ఞానాన్ని నిరంకుశాన్ని జయించి పొందిన మనవిజయాన్ని,
హరించలేరూ ! లేరూ !! ఎవ్వరుకానీ ! ఎన్నడుగానీ !!

★

విజయంపొందీ ప్రసిద్ధికెందిన విప్లవం ! నవంబరు విప్లవం !
నవ సంఘానికి దారిచూపే వెల్గే మన విప్లవం !
తిరుగబడేటి నవ్యయుగాలా కోర్కెల చిహ్నమె విప్లవం !
కూలిచేసే పాలము మన్నే కష్టజీవుల అదృష్టరూపమె విప్లవం !
మామ కష్టం— హార్షధ్వానం— మధురగానమె విప్లవం !
లెనిను వీరుని, శూర యువకుల త్యాగ చిహ్నమె విప్లవం !

పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ మహాసభ

★ అంకలకోడేరులో జనవరి 29, 30, తేదీలలో జరుగును. ★

అధ్యక్షులు: కామ్రేడ్ మద్దూరి అన్నపూర్ణయ్య

ప్రారంభోపన్యాసకురాలు: కామ్రేడ్ కమలాదేవి (ఛటోపాధ్యాయ)

జిల్లా మహిళా మహాసభ. అధ్యక్షురాలు: డాక్టర్. కె. అచ్చమాంబగారు

ఏలూరు
19—1—38

అల్లూరి సత్యనారాయణ
జిల్లాంగ్రెసు సంఘకార్యదర్శి.

ద్వితీయ తమిళనాడు కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ మహాసభ

ఆశోహలు.

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ స్థాపించి నాలుగేండ్లయింది. అవిర్భావ కార్యక్రమం అనేక వేదికలనుంచి విశద పరచబడినవి. కాని యింకా కొంతమంది నాయకులు మనపార్టీని అర్థంచేసికొనక పోవుటయే గాక అపార్థాలు కల్పిస్తున్నారు. ఇప్పుడు యీ అసత్యారోపణలు పెచ్చుమీరిపోయాయి. అందుచే నేను మనల నేను మనపార్టీ నీతిని పునశ్చరణచేసి అనుమానాలను తొలగించుట ఆవసరమని తలంచుతాను.

పేరే సూచించు చున్నటుల కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కాంగ్రెసులో శాఖభాగం. సామ్రాజ్యప్రతికూల పోరాటం బలపరచడం, కాంగ్రెసును సామ్రాజ్య వ్యతిరేక సంస్థను గావించుటయే ఆశయమని పార్టీ నిర్మాణాన్ని వీక్షించిన ప్రతివారికీ తెలుస్తుంది. మన 'నిర్మాణకార్యక్రమం' అణచివేయబడిన, దోచుకోబడుచున్న ప్రజలను, కర్షకుల, కార్మికుల, యువకుల విద్యార్థులస్త్రీల సంఘాలను నిర్మించి వారి హక్కుల కొరకు పోరాడుట. మనదేశములో ప్రధాన రాజకీయ సంస్థ కాంగ్రెసు స్వాతంత్ర్య పోరాటాన్ని నడుపుతున్నది. కాంగ్రెసు తీర్మానాలకు మనం బద్ధులము. కానిమనం దానినితీవ్రకార్యక్రమము అవలంబించి సరియైన సామ్రాజ్యప్రతికూల సంస్థకావాలనికోరుతున్నాం. మనపార్టీ మీరట సమావేశంలో మార్క్సుతాన్ని, విప్లవ తత్వాన్ని వర్గపోరాట సూత్రాలను అంగీకరించి దానిపరాకం క్రిందకు అందరి సోషలిస్టులను ఆకర్షించి దేశంలోని తీవ్రవాద శక్తులన్నిటి అభిప్రాయాల వెలిబుచ్చే సంస్థ అయినది. అటుల దేశంలోని తీవ్రవాదుల సంఘటిత మొనర్చిన మన పార్టీ కాంగ్రెసును జాతీయ సామ్రాజ్యప్రతికూల సంయుక్త సంఘటనగా మార్చ తలంచుతోంది.

సోషలిజం—స్వాతంత్ర్యం

సోషలిజంస్థాపించుటకు ముందు జాతీయస్వాతంత్ర్య స్థాపన అవసరమని మనం మరచి యుండలేదు. అందుచేతనే మనము కాంగ్రెసులో సామ్రాజ్య వ్యతిరేక కార్యక్రమము పెట్టుచున్నాము. సోషలిస్టు కార్యక్రమం రుద్ది కాంగ్రెసులో చీలికలు తెచ్చుట మనపని కాదు. అయితే 'అసలు సోషలిజమును గురించిన ప్రసంగమెందుకు' అనే ప్రశ్న తరుచుగా అడుగుచున్నారు. ప్రశ్న చక్కనిదే: జవాబుచెప్పుటా సులభమే: మనం సోషలిజాన్ని రెండు కారణాలచే బోధించుతున్నాము. జాతీయోద్యమానికి, సోషలిజము సూచించువిధానం అవలంబించుట ద్వారానే సామ్రాజ్యవ్యతిరేక పోరాటం సరియైన మార్గాల నడుస్తుంది. ఆవిధానం అవలంబించుట వల్లనే ప్రజాసామాన్యం కాంగ్రెసులోనికి వస్తారు. జాతీయోద్యమం దాని ఆధిపత్యంక్రింద బలపడుతుంది. అందుకొరకే మనం, వర్గసంఘాలు, కర్షకులకు, కార్మికులకు ఉండాలనీ, వాటిద్వారా వారి దైనందిన హక్కుల కొరకు పోరాటం సాగాలని కోరుతున్నాము. మనము కార్మికులను, కర్షకులను వ్యక్తిగతంగాకూడ కాంగ్రెసులో చేరమంటున్నాం. కాంగ్రెసు మహాసభలో కార్మిక, కర్షకుల సంఘవర్గ ప్రాతినిధ్యం యివ్వాలంటున్నాం. ఈవిధానం వలన కాంగ్రెసుకు కార్మిక కర్షకుల సంఘీకృతిబలం చేకూరుతుంది. నానాటికీ శక్తివంతమవుతుంది. మనం అశలిగొన్న ప్రజాసామాన్యాన్ని కష్టజీవులను సంఘటన చేయాలంటున్నాం. ఎందువలనః వారేస్వాతంత్ర్యోద్యమంలో హృదయపూర్వకంగా సహృదయించి పాల్గొంటారు. స్వాతంత్ర్యోద్యమంలో వారే ఎక్కువ లాభం పొందుతారు. అట్టి కష్టజీవులెవరుః కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులైన మధ్యతరగతులు. మనము సోషలిజం బోధించడానికి రెండో కారణం. మనము అవసర పడినపుడు అధికారం భారతీయుల పరమైనపుడు శక్తి యుక్తి గల్గిన పైతరగతులవారు, ప్రజాసామాన్యాన్ని మోసపుచ్చకుండా అలర్దారీ చేయుటకొరకు, చైనాలోవలె స్వాతంత్ర్యం కొరకు పోరాడిన కష్టజీవులకు అధికారంలో భాగం లేకుండా చేయనివ్వకుండుటకు.

ఈ సందర్భంలో, చీనాలో జరిగిన సంగతుల జ్ఞాపకంచేస్తాను. చరిత్రమరల నేడు భారతదేశంలో తిరిగి ప్రదర్శింప బడుతూంది. నేటివరకు సవ్యంగా సాగుచున్న సామ్రాజ్యవ్యతిరేక సంయుక్త ప్రతిఘటనలో, కాంగ్రెసు మితవాదనాయకులు చీలికతెస్తున్నారు కాంగ్రెసుపార్లమెంటరీ కార్యక్రమ పుణ్యమంటూ, నీరసమైన కానిస్టిట్యూషనల్ పోరాటపు మోజు హెచ్చింది. అన్నిరకాల ఆందోళనలను మ్రింగివేస్తూంది. సామాన్యవిమర్శన, స్నేహపూర్వక పరిశీలనమకూడ విరోధదృష్టితో చూస్తున్నారు. ఈసోషలిస్టులు, మంత్రిపదస్వీకరణకు వ్యతిరేకులు; మంత్రులను యిబ్బందిపెట్ట కోరుతున్నారు; కార్మిక, రైతు ఆందోళనను రెచ్చగొడుతున్నారు; మంత్రివర్గాలను భగ్నపరుచ చూస్తున్నారు. "వీరు కాంగ్రెసుకు శత్రువులు" అనే పరమావధికికూడా వచ్చారు కొందరు.

కామ్రేడ్ మద్దూరి అన్నపూర్ణయ్య గారి అధ్యక్షోపన్యాసం

'తుపాకు చిహ్నాలు' అదిగో కాంగ్రెసుకు 'శుద్ధి' అవసరం అంటున్నారు. బీహారులో వారు రైతుల మధ్య పనిచేయుచున్న కాంగ్రెసువారిని 'డిసిప్లినరీ చర్య 'అని బెదరించుతున్నారు. అఖిలభారత కాంగ్రెస్ వర్కింగుకమిటీ వారికి సహాయపడి తీర్మానించింది. ఈదాటికి గురిఅయ్యేది సోషలిస్టులు, రైతు సేవకులు కార్మిక సేవకులు. బీహారులో యీదాడి ఎటుల ప్రారంభ మయినదీ గమనించండి. జమీందారులకు కాంగ్రెసు నాయకులకు బీహారులో రాజీ జరిగింది. ఈరాజీవలన తమకు తీరని నష్టం వాటిల్లినదని రైతులు భావించారు. ఐక్యకంఠంతో వారంతా ఎదురుతిరిగారు. సోషలిస్టులు, రైతుసేవకులు అయిన కాంగ్రెసువాదులు వారికి అండగా నిలచారు. మరి కాంగ్రెసుకమిటీ 'సహజానంద'వంటి ప్రముఖ కాంగ్రెసువాదులను తమ అధికారంలోనున్న పొలిమేరల కెక్కరాదన్నది. ఇంతకంటే అధికార దుర్వినియోగముంటుందా? కాని కాంగ్రెసు నాయకులు "వింటావా—చస్తావా" అంటున్నారు. ఇది రైతుసేవకులకు, సంఘాలకు బీహారులో పట్టినగతి. డాక్టర్ సన్ యెట్ సేనుగారు నిర్మించిన సంయుక్త ప్రతిఘటన చీనాలో తరువాత ఎటుల భగ్నపరుచబడిందో జ్ఞాపకం చేస్తూంది. చాంకేషేక్ జమీందారుల ఒత్తిడికాగలేక రైతులు తిరుగుబాటు చేసినపుడు, జమీందారులవైపు చేరాడు. రైతుతిరుగుబాటును, వారికి అండగానిలచిన కమ్యూనిస్టులను దారుణంగా హింసించాడు. అయినా కమ్యూనిస్టులు 1931 నుండి నేటివరకు జపాను సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి స్నేహపూర్వక సహకారానికి సంసిద్ధత తెలుపుతున్నారు. దానిఫలితమే నేడు చైనాప్రజలంతా జపాను అక్రమణాన్ని అరికట్టడానికి జాతీయస్వాతంత్ర్యాన్ని కాపాడటానికి సంయుక్త ప్రతిఘటనద్వారా పోరాడుతున్నారు.

మనకాంగ్రెసు మహానాయకులు చరిత్ర నేర్పిన పాఠాలను గమనించుటలేదు. 1027 లో చేసిన పొరపాటును చైనా జాతీయవాదులు 1937 లో దిద్దుకొన్నారు. జపాను ఫిరంగిమ్రోతలలో చీనాప్రజల సంయుక్త జాతీయప్రతిఘటన యేర్పడింది. మన కాంగ్రెసునాయకులు జాతీయపోరాటాన్ని కానిస్టిట్యూషనలిజంగా మార్చుతూ యువకసోషలిస్టుల విమర్శనలకు బెదరి వారిని 'కాంగ్రెస్ శత్రువులు'అని యెంచుటలోని తప్పును ఎపుడు గ్రహించుతారు? బ్రిటీషువారి తుపాకి మడమలు సంయుక్త ప్రతిఘటన—సోషలి

(12 వ పేజీ చూడుడు)

నవశక్తి

19—1—38 బుధవారం

సోవియటు యూనియనుకు జేజేలు

కాల్ మార్క్సుచే శాస్త్రీయంగా నిరూపింపబడిన సామ్యవాదం ఎంత పూజ్యనీయమైనా పుస్తకాలలో బూజుపట్ట వలసిందేగాని జాతికి నిత్యజీవనంలో ధూప దీప నైవేద్యములందుట అసంభవమని పలువురు రాజనీతిజ్ఞులు పదే పదే పాడినపాట సత్యదూరమని ఋజువుచేయుటకో యున్నట్లు లెనిన్ మహాశయుడు రష్యాదేశమందు జన్మించి సామ్యవాదమహాశాస్త్రమును అతిరాల అమలుజరిపి 1924 వ సం॥ లో అస్తమించాడు. ఈనెల 21 వ తేదీని లోకమంతట ఆమహనీయుని వర్ధంత్యుత్సవాలు జరుగుచుండుట నిర్వివాదాంశము. 1917 సం॥ ములో లెనిన్ నాయకత్వంక్రింద యేర్పడిన సోవియట్ యూనియను, లెనిన్ అనంతరము స్టాలిన్‌యొక్క ఆధ్వర్యంక్రింద నేటివరకు జయప్రదంగా సాగుతున్నది. ఈకార్మిక కర్షకరాజ్యంలో "అన్నమో రామచంద్రా" యని అంగలార్చు అభాగ్యులు లేరు. మానమును రక్షించుటకువలయు వస్త్రమునకైనను వాచిపోతిమని విలపించు మానవతీమణులు మచ్చునకైన లేరు. తలదాచుకొనుటకు శాస్త నెలవైనలేదని తహ తహలాడు దరిద్రులనశేషశూన్యము. నిఖిలజనంబులకు నిలువనీడ, కట్టబట్ట, తినతిండి పుష్కలంగాదొరకు పుణ్యభూమి నేడు రష్యాయొక్కటేనన్న మరేదియు లేదు. నిరుద్యోగుల నిట్టూర్పులు, అశురాస్యులుకాని అజ్ఞానుల హాహాకారములు అచ్చటనున్న ఏదియంత నైజాంప్రభువులను వేలంలో అవలీలగా పాడగల్గిన కుబేరులుగల అమెరికాలో అసంఖ్యాకులగు అన్నాతురులగుచున్నారు. "రవి అస్తమింపని" అఖండసామ్రాజ్యానికి కేంద్రముగు లండనులో లబో లబో యని మొత్తుచున్న నిరుద్యోగులు మెండుగానున్నారు. కాని కంచుకాగడావేసి వెదకినా కనపడరు. రష్యాలో కడుపులు కాలుచున్న క్షుధార్తులు. కార్మిక కర్షకుల కలకలారావములు, ముగ్ధల ముదితగానములు, పసిపాపల పకపక్కు నేత్రపర్వంగా చూడాలంటే సోవియట్ రష్యాకు పోవాలి. రష్యాలోని నృత్యగీతాదికళలు రవీంద్రుని రంజింప చేశాయి. రష్యానాట్యకళ హరీంద్రుని (చటోపాధ్యాయ) హృదయాన్ని హరించింది. సామ్యవాదంచే రష్యాలో సర్వత్ర కల్గిన శాంతిసంతుష్టులు, జవహర్ పండితుని మనస్సును సంపూర్ణంగా స్వాధీన పరచుకొన్నాయి. పరిశ్రమలు అపరిమితంగా వృద్ధిపొందేయి రష్యాలో. వ్యవసాయంలో నూతనయుగం యేర్పడింది. వేయేల? సర్వతోముఖవికాసము సర్వత్రా తాండవమాడుతోంది సోవియటు రష్యాలో.

ఎంతయున్ననేమి నియంతృత్వమే కాని నిజమైన ప్రజాస్వామికము లేదని యొక ఆక్షేపణ కలదు రష్యాపై. "చూడండి దారుణ పురికృత్యాలు ట్రాట్స్కీ అనుచరులపై" అని ప్రేలెత్తి చూపుతారు. గోరంతలు కొండంతలు చేస్తూ ఖండఖండాలకు వార్తలను వ్యాపింపచేస్తున్నారు రాయిటరు సంఘమును, యితర వార్తాహరులను. ఫేసిస్టు దేశాలలోనూ, పెట్టుబడిదారీ ప్రభుత్వాలలోనూ అనుదినము హద్దుపద్దు లేకుండాజరిగే హత్యాకాండలో యిది యెన్నోవంతో ఆలోచిస్తే సముద్రంలో కాకిరెట్టలా కనపడుతూంది రష్యాలో నడచిన శిక్షావిధానము. వందలకొలది వర్షాలు దాస్యకూపమున బడి కొట్టుకొని పడరాని బాధలుపడి భరింపరాని అవమానాలు పొంది లక్షలకొలది పురుషులు, స్త్రీలు, శిశువులు విప్లవముతో ఆహుతియై సంపాదించిన కార్మిక కర్షకరాజ్యమును భగ్నపరచుటకు ఫేసిస్టు ముండగీడుల సహాయముతో కుట్రలుపన్నిన కుటిలాత్ములపై—వారిది వరలో యెంతటిపేరు ప్రతిష్ఠలు పొందినవారైనను సరే—దయాదాక్షిణ్యములు చూపుట బలహీనమనిపించుకొనును గాని రాజనీతి యనిపించుకోదు.

గతవారంలో స్టాలిన్‌చే తయారుచేయబడిన నూతనరాజ్యాంగ విధానం అములులోనికి వచ్చింది. ఎన్నికలు పూర్తిగా యిన్ని యేళ్ళనుండి స్టాలిన్ అవలంబించిన విధానమునందు దేశముయొక్క పూర్ణవిశ్వాసాన్ని వ్యక్తము చేసినవి. యుక్తవయస్సువచ్చిన ప్రతివానికి ఓటుహక్కు నిచ్చారు. ప్రజాస్వామికసూత్రము పూర్ణత్వము నొందెను. 1143 మంది మెంబర్లుగల శాసనసభలు యెన్నుకోబడెను. ప్రపంచములో నెచ్చటను యింత పెద్దసభ లేదు. 150 జాతులకిందు ప్రాతినిధ్యం కల్గింది. అన్నిసంఘాలవారూ ఇందు సభ్యులుగా నున్నారు. కార్మికులు, కర్షకులు, పాలనమ్ముకొని జీవనంచేయు వనితలు, శాసనసభలో సభ్యులు. పెట్టుబడిదారీ విధానంలో పెరిగిన యితర దేశస్థులకిది వెగటుగా దోచవచ్చును. "పాల అవ్వలమ్మల ప్రభుత్వం" ప్రపంచానికి ఆదర్శప్రాయమాయని కొందరు గేలిచేయవచ్చు. "రేపల్లెవాడలో గోపమ్మ" దగ్గర పెరిగిన బాలకృష్ణు నారాధించు భారతీయులు కూడా గేలిచేస్తారా? పాల అవ్వలమ్మలకు భాగముండే ప్రభుత్వమే నిజంగా పాటకజనుల కాశాజ్యోతి. అంధకారబంధురమైయున్న నేటిప్రపంచమునకు కాంతి నిచ్చుచున్న యేకదీపస్తంభమైన సోవియటు యూనియనునకిదే మా జోహారులు. మిట్టమధ్యాహ్నపు యెండలో నడియెడారిలో నాలుక యెండిపోయి దాహంకొరకు తహతహపడుచున్న పాంథునికి తటాలున నొకచలువనీటి సరస్సు కనబడగానే నవశక్తి యెట్లుకల్గునో ఆకలిబాధచే అలమటనొందుచున్న అసంఖ్యాకజనంబునకు నేడు సోవియటురష్యా నూతన జీవచైతన్యముల ప్రసాదించును. ప్రపంచ కష్టజీవులకు మాతృభూమి యగు సోవియటు యూనియనునకు మా మనఃపూర్వకముగ జే జేలు.

పశ్చిమ కృష్ణాజిల్లా ఎన్నికలు

అనుశీర్షికక్రింద ది 1—8—37 వ తేదీ ఆంధ్రపత్రికలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులగు డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ప్రకటనలో శ్రీయుత బ్రహ్మయ్యగారు వారికి ఉచితమనితోచిన పరిష్కారము చేసియున్నారనియు, నేను (తాము) చేసినది ఉభయులకు రాజీనాని లోగడఏర్పాట్లకు వ్యతిరేకమనియు వ్రాసియున్నారు. యీఉచితపరిష్కారము, రాజీలలోగల్గు పాఠకులకు వివరముగా తెల్పవలసి వచ్చినందులకు చింతిలుచున్నాను.

శ్రీయుత బ్రహ్మయ్యగారి ఉచితపరిష్కారము ది 30—12—37 ఆంధ్రపత్రికలో పాఠకులు చదివియేయున్నారు. వారితీర్పులో నియోజకవర్గములనేర్పాటుచేయుట మొదలు నామినేషనులు తీసుకొనుట ఎన్నికలు జరుపుటవరకుగల సక్రమముగా జరుగనట్లు నిర్ధారణకాబడినది గనుక పశ్చిమకృష్ణాకాంగ్రెసు ఎన్నికోద్యోగిగారిచే జరుపబడిన కార్యక్రమమంతయు యిందుమూలమున రద్దుచేయుచు తిరిగి యెన్నికలు జరుపుటకుగాను ఆంధ్రరాష్ట్ర కార్యసంఘసభ్యులగు శ్రీయుత కొల్లిపర సూరయ్యగారిని ఏర్పాటుచేసి ఓటర్లలిస్టు సవరించుట, నియోజకవర్గముల నేర్పరుచుట, నామినేషనులు తీసికొనుట ఆదిఎన్నికలు జరుపుటవరకుగల కార్యక్రమమంతయు యిచ్చియున్నారు. వానిపై నేను ఎన్నికోద్యోగిహక్కునకును, జిల్లాపరిష్కాంగ్రెసుకమిటీ నిర్ణయమునకును భంగముకలుగ జేయుచున్న యీతీర్పుపై అఖిలభారతకాంగ్రెసు సంఘాధ్యక్షులకు తంతిద్వారా తెలియపరచుకొని, తీర్పులో తమతీర్పునకు ఆధారముగా ప్రకటించిన అఖిలభారతసంఘమువారి ఆర్డరునకును, వారిఅగ్రసైడింగ్ కార్యదర్శిగారి రిపోర్టునకును నకళ్లు యిప్పించవలసినదిగా దరఖాస్తుచేసి వాటిని స్వయముగా చదయుటకు

(11 వ పేజీ చూడుడు.)

★జమీందారీవిచారణాసంఘం★

[మా ప్రతినిధి]

జమీందారీ విచారణసంఘం రాకతో రాజమండ్రికొక కళవచ్చింది. ఈవిచారణ సంఘంతో ఒకకదలిక గల్గింది.

జమీందారీ విచారణసంఘం 16 వ తేదీన ప్రారంభమయినా తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘంవారికి మొదటి తారీఖునుంచీ హడావిడిగానేఉంది. యువతి ష్యాపత్రం ఏమయినాసరే ఎత్తిస్తుందని వివరించి చెప్పవలసినందుకు దీనిలమంచి అభినందనాలు. ఆతీస్పులా పొందే పట్టాభిరామయ్యగారి (జిల్లారైతుసంఘ కార్యదర్శి) కృషి దీనిపై మరలింది. పిల్లపిల్ల ఎంక్వైరులు ఎన్నోజరిగేవి. ఈవిచారణలో భయంలేకుండా రైతులు తమబాధలు చెప్పేవారు. పట్టాభిరామయ్యగారు, సాక్ష్యంకు ఏమే రికార్డులవసరమో, తెలియజేస్తూఉండేవారు. ఇన్నాళ్ళూ హృదయంలో అణగి ఉన్న బాధఅంతా రైతుసంఘాలముందు వెళ్ళబోసుకోడంతో కొంతఉపశాంతికూడా కల్గేది. ఈరాకపోకలతో, ప్రక్కనున్న నవశక్తి, సోషలిస్టు ఆఫీసులకు కొంచెం ఇబ్బందికల్గినా తాముపాటుపడే వర్గాలకొఱకేకాబట్టి సహించేవారు. సహించడమేకాదు—వలసిన సహాయం చేసేవారు.

16 వ తేదీ ఉదయం మ్యూజియం బిల్డింగ్సులో విచారణ ప్రారంభం. మ్యూజియం చూచినపుడల్లా మద్రాసులో 'చచ్చినకాలేజి' జ్ఞాపకంవచ్చేది. ఇందులో విచారణ కమిటీ పెట్టడంవగానే, జమీందారీ విధానం మరణవేదనలు పొందుతుందేమో అని భావనకల్గింది.

విచారణ ప్రారంభమయింది. మంత్రిగారైన ప్రకాశం పంతులుగారి వదనంపైని విచారరేఖల్లో కొంచెం సంతసం తొణకిసలాడుతున్నది. రెండుప్రక్కలా వేసినకుర్చీలపై సభ్యులుకూర్చున్నారు. నౌకరీల దబాయించి వెళ్ళించుకొన్న కుర్చీలపై ఆసీనులయ్యారు విలేఖర్లు....

పిఠాపురం, రావిలంక, మొఖాసా, గొల్లప్రోలు, ముక్త్యాల జమీలలోని రైతులు సాక్ష్యంఇచ్చారు. మొదటిసాక్ష్యం ఇచ్చినాయన కొంచెం విద్యావంతుడయినా గాభరాపడ్డారు. ఏమిటండీ, ఎందుకు గాభరాపడ్డారు, అని అడిగాను తర్వాత. "ఏమిచేయమండి. ఇదేంవిచారణసంఘం బాబూ. అదోరౌండుటేబిల్ కాన్ఫరెన్సు లాగఉంది. పైగా మా దివానూ, పెద్దపెద్దఉద్యోగస్థులందరూ ఎదురుగా గుడ్లురుముతూ చూస్తుంటె ఎలా చెప్పడం." అని అన్నారు. తక్కిన రెండుసాక్ష్యాలుగూడ బాగానే జరిగిపోయాయి. ముక్త్యాల గురించి ఒకాయన చెబుతున్నాడు. నోటిమాటలే గాకుండా ఎంతోరికార్డుకూడ చూపించగలిగారు. పాపం! ప్రొద్దుటనుంచి క్రాస్ఎగ్జామినేషన్‌తో అమాయక రైతులను తబ్బిబ్బుచేస్తున్న మీర్జాపురంవారికి ఆదుర్దాహెచ్చింది. "మీకీరికార్డు ఎలాదొరికింది"... అని అడిగారు. ఆయన తనవతండ్రి ఏదోఉద్యోగస్థుడని చెప్పాడు. అంతటితో ఆగలేదు. మీర్జాపురంగారు. ఈసంభాషణ జరిగింది.

"మీరు సోషలిస్టులా?

"కాదు."

"రైతుసంఘ సభ్యులా"

"కాదు."

"జమీందార్ల గురించి ఇంతతెలుసున్నారు, మీఆస్తి కూడ పంచిపెడతారా?

"ఏమో, మాదిమాకు చాలటంలేదండి!"

ముక్త్యాల సాక్ష్యంతో అహోజా జరిగిపోయింది. సభముగియగానే, కోట్లు పలసాగలు, కర్రలతో ఎస్టేటు ఉద్యోగస్థులంతా 'తయారు.' వాళ్ళెవరూ జమీందార్లకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వటం లేదేమని సందేహం వచ్చింది. "అంతరివిచారణ అయాక షరాయిసులో ఇస్తారని—అందాకా ఈవిచారణలో రైతులు చెప్పే బాధలకు వ్యతిరేక సాక్ష్యాలు రికార్డులు తయారుచేయడానికే ఈయెత్తులు వేస్తున్నారని తెలియవచ్చింది.

17 వ తేదీ విచారణలో ముక్త్యాల, కోటవల్లి, తేలప్రోలు, పిఠాపురం రావిలంక మొదలైన జమీన్ లోని రైతులు తమకష్టాలను గురించి చెప్పుకొంటున్నారు. ఏమిటో పాపం! రైతుసంఘాల వాసన పిరికి తగిలింది. ప్రతివానిని రైతుసంఘసభ్యులా? సోషలిస్టులా అని ప్రశ్నించడం ఎక్కువయింది. ఒక ముస్లిం రైతు సాక్ష్యం చెబుతోంటే "మీరేసంఘం తరపున వచ్చారండీ" అని ప్రశ్నించారు మీర్జాపురం మహారాజులుంగారు. "ఎవరితరఫునో రావడం ఏమిటండి. మాకష్టాలు చెప్పుకోవడానికి ఇంకొకరితరఫు ఎందుకండీ" అని జవాబు చెప్పాడు. ఆ రైతునే మరొక ప్రశ్నవేసినారు. "మీరంతా సంఘాలలోవున్నారు, మీ పూర్వుల్లో అందరూకలిసి ఉంటారా?" "జమీందారులు మనిని కలవనిస్తారటండీ" అని మాటగా జవాబిచ్చాడు.

18 వ తేదీనే రైతులలోఉండే బాధ, ఉత్సాహం వెల్లడయింది. ఎన్నోపల్లెలనుండి దూరప్రదేశాలనుండి రైతులువచ్చారు. అన్నిటికంటే విశేషం కంభంపాటి సత్యనారాయణగారి నాయకత్వంక్రింద 80-90 మైళ్ళ దూరంలోఉన్న తునిరైతులు. గొల్లలు. బోయలు కాలినడకను బయలుదేరివచ్చారు. పరోప్రక్కనుండి కోయవారలు వచ్చారు. ఏరువారలైనా బానిసలే. ఆనిహారైతు సముదాయం రాజమండ్రి ఇరుకుసందుల గుండా ఉత్సవానికి బయలుదేరింది. 80 మైళ్లనడిచి వచ్చామే అని నిరుత్సాహంలేదు. అలసటలేదు. ఆపీక్కుపోయిన కళ్ళలో ఏదో ఆనందం! ఆ ముడుత పడ్డ వదనాలపైన ఏదో ఆశారేఖ. 'జమీందారీవిధానం' అనగానే పోవాలంటూ 5 వేల సభ్యులూ ఐక్యకంఠంతో పలికారు. "రైతుసంఘాలకీ కూలి సంఘాలకీ జై" అంటే జై యంటూ ప్రతిధ్వనించింది. "రాబోయే ప్రజారాజ్యానికీ, కూలీరైతు రాజ్యానికిజై" అంటుంటేమా ప్రక్కనున్న ఆంజనేయస్వామి గుడిలోని గంటలూ మోగిగలేకపోయినయి. రాత్రింబవళ్లు టకటకలాడుతున్న రైతుసంఘ ఆఫీసుకు ఎదురుగా ఉన్న పిఠాపురంవారి మఠంలోని టైప్ రైటర్ కూడా హడలి బల్లమీదనుంచి క్రిందపడింది. ఉత్సవంఅంతా ఎర్రజెండాలతో అలంకరింప బడిఉంది! 'విప్లవంవర్ధిల్లుగాక, సామ్రాజ్యవాదం నశించుగాక' అని నినాదాలు వ్రాసిన ఎర్రగుడ్డలున్నాయి. 'జమీందారీ విధానం పోవాలి. లంచగొండితనం పోవాలి, స్వంతసేరీలు రద్దుకావాలి' అంటూ అట్టలనిండా వ్రాసిఉన్నాయి. నినాదాలు పల్కుటప్పుడు కొందరు తమచేతులను ఎత్తేవారు. మరికొందరు తమపిడికిలి బిగించేవాళ్ళు. చేతులనిండా కర్రలు, జెండాలు ఒకేరకంగా పోతున్న ఆ రైతు యాత్రికులను చూస్తే, జమీందారీ విధానాన్ని గాదు, బ్రిటిష్‌ప్రభుత్వాన్నికూడా.... 4 గంటలకల్లా మంత్రిగారికి తమకష్టాలు వెల్లడించుకొని మెమొరాండం ఇవ్వాలని మ్యూజియంకోటలో వరుసదీరియున్నారు. ప్రకాశంపంతులుగారు కారుదిగి, సబ్ఇన్ స్పెక్టర్ల సలాములు అందుకొని, ఆయన ప్రియమైన హాసం కోసం తపస్సుచేసే ఛోటాకాంగ్రెస్ నాయకులవంక ఒక 'అపాంగవీక్షణం' పారేసి రైతుల సభ్యని చేరారు, ఒక్కసారి దుమ్ము ఆ ఎర్రజెండాలు ఎగిరినయి. 'కూలీ రైతు సంఘాలకూ' అనగానే జై యని ఆకాశం పిక్కటిల్లింది. రాబోయే ప్రజా రాజ్యానికి' అంటే జై అంటూ తమ తమ కర్రల్ని ఉత్సాహంగా పైకిఎత్తారు. ఆ ఎఱ్ఱజెండాలు— ఆకర్రలు— ఆయువకుల రైతుల నినాదాలు— నామది తిరిగిపోయింది. ఒకఉన్మాద అవస్థలోపడ్డాను. ఆ కర్రలలో రుపాయిలు కన్పించాయి. ఆపోలీసులలో బ్రిటిష్ సైన్యం కన్పించింది. స్వాతంత్ర్యానికి— ఓమహావిప్లవం— ఎంతోదూరంలేదని అనుకొన్నాను. కూడొస్తుంది కూడొస్తుంది అన్నమాటలు నన్ను మళ్లీ ఈలోకానికి తెచ్చాయి....

ఆ ప్రొద్దునే వచ్చిన రంగాగారు జమీన్ రైతుల కనీసపు కోర్కెల మెమొరాండం ఇచ్చారు ప్రకాశంగారికి.

అవిచారణ కమిటీలో ఇద్దరుస్త్రీలు విచారకరంగా చెప్పిన సాక్ష్యం హృదయ విదారకంగాఉంది. దౌర్జన్య గాథ హృదయాన్ని కలచివేసింది. కుములిపోయాను. ఒకపల్లెపల్లి రైతు సాక్ష్యంచెపుతూ 'మేము కలెక్టర్‌గారికి రైతుసంఘంద్వారా పెటిషన్ పెట్టుకొన్నాం, జవాబురాలేదు.' అనిచెప్పాడు. ప్రకాశంగారికి ఎందుకో కొంత ఉగ్రతహెచ్చింది. "అయితే రైతు సంఘాలు ఏమి యాక్షన్ తీసుకొన్నాయి" అని అడిగారు. "ఏమి తీసుకోగలవండీ—అధికారం ఏముంది వాటికి" అన్నాడాయన. "మరేమి చేస్తావు ఇకముందు" అని ప్రకాశంగారు. "ఏమి చేయగలమండీ—పన్నులు కట్టుకోలేం గనుక యివ్వం" అన్నాడా రైతు. ప్రకాశం పంతులుగారు. "ఇదేనా మీ రైతు సంఘాలు చెప్పేది. వేలాపాలాలేకుండా పన్నుల నిరాకరణమా?" అని గదమాయించారు. ఆయన మాటలలో అర్థం ఉంది. పెద్ద పోరాటానికి దారి తీసేటందుకే చిన్న చిన్న పోరాటాలు—సహాయ నిరాకరణాలు సాగించాలి. కాని రైతుల కష్టాలు తెలిసిఉన్న మంత్రులు, త్వరలో వారికి సౌకర్యాలు కలుగజేయకపోతే, వారు ఇలాంటి పద్ధతులకు—మన మంత్రులున్నారనే గంపెడాశతో—దిగుతారు. అప్పుడు రైతు సంఘాల మాటా వినరు. ఇది రైతుసంఘాల సలహాయూగాదు.

సాయంత్రం శ్రద్ధానందఘాటులో సభ. ఉత్సవాలు—మంత్రులముందు సాక్ష్యాలు చెప్పడం అయినా విసుగుపుట్టలేదు. సరిగ్గా తిండి తిప్పలున్నయ్యో లేవో కూడా తెలీదు. అయినా సభకువచ్చారు. సభకు మద్దూరి అన్నపూర్ణయ్యగారు అధ్యక్షత వహించారు. రంగా, సుందరయ్య, కొమ్మారెడ్డి, వెంకట్రామా నాయుడుగార్లు ఉపన్యసించారు.

ఈయాత్రలు—ఉపన్యాసాలు— విచారణకమిటీ చెప్పే దేమిటి? పురాతన—అనాగరిక—జమీందారీ విధానం పోవాలని—పోతుందని. రైతుమహాజనంలో దారిద్ర్యం—బాధ—ఆకలి వల్ల విప్లవ చిహ్నాలు దృగ్గోచరమౌతున్నాయి. తమ కష్టాలు తీర్చేవాళ్ళుంటే—80 మైళ్ళు నడవటమే గాదు — యుద్ధభూమిలో మృత్యువు వద్దకు కూడా నడవటానికి సంసిద్ధులవుతున్నారని తెలుస్తుంది. ఈ ప్రజాఉద్యమం—ఈ విప్లవ చిహ్నాలు—మన స్వాతంత్ర్యం సన్నిహితంగా ఉన్నదని—ఒక ఆశాజ్యోతి—ఆశారేఖ.

★ప్రపంచ విప్లవానికి దారిని చూపే రష్యా విప్లవం★

నవంబర్ విప్లవం నేర్పే పాఠం ఏమిటి?



★ లెనిన్ ★

ఇరువది యేండ్లక్రిందట రష్యావిప్లవం విజయ మందినది. ఈ విజయంతో రష్యా చరిత్రలో— మానవ చరిత్రలోనే ఒక నవయుగ మారంభమయింది. ప్రపంచములో ఆరవభాగంలో సోషలిస్టు సమాజం ఏర్పాటు నిర్విఘ్నంగా—కాదు, నానా ఆటంకాలన్నీ దాటి జయించుతూ ఇరువదేండ్లు గడిచింది. ఈ ఇరువ దేండ్లలోను సోవియట్ రష్యా ఒక మహోత్కృష్ట విజ యాన్ని సాధించింది.

విప్లవవిజయం, దారిద్ర్యం నిరుద్యోగం ఆకలి దానినత్వంతో శ్రామికులను బాధించే కేపిటలిస్టు (ధనిక) ప్రపంచానికి పెద్ద దెబ్బ కొట్టింది. స్వంత లాభాలకోసం యుద్ధాలు ప్రేరేపించి, ప్రజా సామ్రాజ్యంతో పేదల అధికారాలను హరించే దోపిడి గాండ్రకు చేటుని ఉపాయం వ్యక్తంచేసింది.

మానవచరిత్రలో ఇరువదేండ్లు ఒక క్షణం. కాని ఒక్కొక్క క్షణమే భావిచరిత్రకు రూపునిచ్చేది అవుతుంది. నవంబర్ విప్లవం—రష్యాలో సోషలిస్టు సమాజనిర్మాణం— ప్రపంచ విప్లవానికి బాటా దారి



★ లెనిన్ సతి కృపస్కాయా ★

తీస్తూన్న సూచనలు—మానవత్వాన్ని మరొక మారిన పంథాలో నడిపించుచున్నాయి. పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు, ఫేసిస్టులు చేసే సన్నాహాలు, కుట్రలకు, విషవార్తా ప్రచారాలకు లొంగక, నవం బర్ విప్లవతారక, దారిద్ర్య, నిరుద్యోగ దానిసత్వ అంధకారంతో కొట్టుకులాడే ప్రపంచంలో, దేదీప్య మానంగా వెల్గుతున్నది.

ఆనాడు కొందరు, మార్గముద్ర దాని సలకు "ప్రపంచ మానవ సౌభ్రాతృత్వం, ప్రేమ" అని గోల పెట్టారు. కాని అది వారి సందేశాలు విడగొట్టలేక పోయింది. పెట్టుబడిదారులక్రింద నలిగిపోయే లక్షల కొలది కష్టజీవులకు కారల్‌మార్క్సు 'స్వర్గహిత సంఘం' అన్నాడు. తమ దానిసత్వాన్నే పోరాటం లోకి దింపమన్నాడు. అధికారం చాల్కొమన్నాడు. తమకు—తమకేనాడు—ప్రపంచ మానవజాలమే స్వేచ్ఛ సంపాదించుకొంటే అన్నాడు. అది ఆనాటి మార్క్సు జోస్యం—కల. కాని ఆ జోస్యం లాంటిది జోస్యం గాదు. ఆ కల ఎల్లకాలేమ.

సోవియట్ రష్యాలో బోల్షివిక్ పార్టీ నాయకత్వం క్రింద, స్టాలిన్ నాయకత్వంక్రింద, చార్మిక విప్లవం ఆనాటి మార్క్సు కలనాడు ఆచరణలో రావడం చూస్తున్నాము.

1917 నవంబర్ 7 వ తేదీన పీటర్సుబర్గులో వింటరు భవనంపై 'అరోరా' యుద్ధనౌక మహాకి గుండ్లు పేల్చింది. ఆ ధ్వనుల్లో కేపిటలిస్టు సమాజపు మండువాలు ప్రతిధ్వనించినయి. మారిన విప్లవ విజయానికి సమస్తాంధ్రప్రపంచంలో పేదయిధ్వనులు కూడ ప్రతిధ్వనించినయి. ఆనాటి నుండి ఈ ధ్వనులు ప్రపంచమంతా ప్రతిధ్వనింపసాగినయి. ఒక్కొనాటి విప్లవతరంగం లేచింది. బెర్లిన్, మ్యూనిచ్, వియన్నా, బుడాపెస్టు నగరాలలో, యూరపు యుద్ధభూములలో, ఇంగ్లండ్, అమెరికా కార్మిక పోరాటాలలో, ఊరేగింపులలో సోవియట్ విప్లవపతాకం—ఎర్రజెండా ఎగ రింది. కాని ఆ విప్లవ ఉత్సాహాన్ని అణచివేశారు. కాని విప్లవపతాకం, నూతన మార్గాలు త్రొక్కుతూ, నూతన కార్యక్రమాలు సూచిస్తూ పోరాట చిహ్నంగా ఎగురుతూనే ఉంది.

యూరప్—అమెరికాల కార్మికవర్గం తప్పుడు నాయ కుల చేతులలో పడింది. జాతీయత అనే పేరిట సామ్రాజ్యవాద యుద్ధాలలో స్వార్థాని తమ వర్గ సోద రుల కుత్తుకలే తెగకోయమన్నారు. ప్రజాస్వామ్యం పేరిట కేపిటలిస్టు ప్రభుత్వాన్ని—నిరంకుశత్వాన్ని నిల బెట్టమన్నారు. పర్గశాంతి అనే పేరిట నిరుద్యోగం— జీతాల తగ్గింపులకు పాలయ్యారు కార్మికులు. ఆ తప్పుడు త్రోవల నడచిన కార్మికులకు అపజయం లొంగిపోవడం....

ఇరువదేండ్లనాడు మాస్కో రేడియో టవర్ నుండి ఒక పిలుపు. అది ఒకరికి గాదు—ఇద్దరికిగాదు—ప్రపం చంలోని అందరకూ—అందరకూ. ఆ పిలుపు అన్ని జాతులను కాంగ్రెసు చేసింది. కాని ప్రపంచాన్ని దాని నిర్బంధం మరల వల్ల— పెట్టుబడిదారీ పద్ధతిని యుద్ధానికి దించింది. విప్లవ పోరాటానికై, కార్మిక విప్లవ ప్రజాస్వామ్యానికై, పెట్టుబడిదారీ సమాజంలో— విప్లవాన్ని ప్రజాస్వామ్యంతో నడిపెడిన పోరాటాన్ని ప్రబోధించింది. ప్రపంచంలోని చానిసల సంఘటనే. రష్యావిప్లవ శ్రామికులతో కలిసి రష్యా నవంబరు విప్లవంయొక్క ప్రపంచ విప్లవానికి దారి చేయుంచునని చేయకొన్నది.

లక్షలాదిగా ఉద్యమం చేస్తారు. కాని రొద్దిమందే వచ్చారు. నవంబరు పతాకంక్రింద చేరారు. నవం బరు విప్లవ మార్గాన నడిచారు. ఆ పతాకం అంతర్జా తీయ కమ్యూనిస్టు పార్టీది. కమ్యూనిస్టులు తమ పోరా టాన్ని క్రమంగా సాగించారు. చైనా, ఇండియా, ద్వీపాంతరాల వలసదేశాలు కార్మికులను తమ ప్రక్కకు లాగి మొదలుపెట్టారు. కాని ఇంకా ప్రజా



★ స్టాలిన్ అనుచర్లతో ★

సామాన్యంలో పెక్కుమంది తప్పుడు నాయకులు— రాజీబేరగాళ్ళ—చేతులలో వచ్చారు.

కమ్యూనిస్టు విప్లవ తరంగంవల్ల ధనికప్రపంచం గజగజలాడింది. పెట్టుబడిదారివర్గం తమ దోపిడిని ఇంకా క్రూరంగా సాగించుకొంటానికి ఫేసిస్టు రూపం దాల్చింది. కమ్యూనిజం ఫేసిజాన్ని ప్రత్యక్షంగా తినంత తానేఎదుర్కొగల్గిన శక్తిగల్గియుండలేదు. కార్మిక సం ఘాలను అణచివేసింది ఫేసిజం, ధనిక ప్రజాస్వామ్యం కూడ రద్దయింది. వలసరాజ్యాల దోపిడి కోసరం యుద్ధాలకు గంగురులెత్తే ఫేసిస్టులు, స్పెయిన్, చైనాల లో యుద్ధాలు ప్రారంభించారు. అంతర్జాతీయ కమ్యూ నిష్టుపార్టీకి వ్యతిరేకంగా తమచేతులు కల్పుకొన్నారు.

రష్యావిప్లవం ప్రపంచానికొక పాఠం గరిపింది. ఒక ప్రక్క కేపిటలిస్టు సమాజంలోని పరస్పర వ్యతిరేక పద్ధతులు; ఆర్థికమాంద్యం; ముడివస్తువుల్ని పంటల్ని ధరలు పెరగటానికి నాశనంచేయడం; లక్షలకొలది కార్మికులు నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యంతో బాధ పడటం; పలుదేశములపైన సామ్రాజ్యవాదుల నియంతృత్వం పైన, సామ్రాజ్యవాదులు ఫేసిస్టుల చేసేయుండగా; చిన్నచిన్న దేశాలు మరొకప్రక్క కార్మిక శ్రామి కులు పాతదానిని సమాజాన్ని ధ్వంసంచేసి, నూతనా సమష్టిపద్ధతులతో, నిరుద్యోగంలేని— మానవుని మానవుడు దోచుకోవటంలేని—నూతన ప్రపంచాన్ని సృష్టించ డం చూస్తున్నారు.

తరతరాలనుండి కార్మికులను పెదదారుల దొక్కిం చారు తప్పుడు నాయకులు. వారితో రాజ్యాంగికంగా ఫేసిస్టులచేతిలో అపజయాల్ని పొందారు. కాని నేను కొన్ని శుభసూచనలు కన్పించుచున్నాయి. నవంబరు విప్లవానికై కమ్యూనిస్టులు చేసిన త్యాగం—బలి ఫలితం పొందుతున్నది. కేపిటలిజానికి (పెట్టుబడిదారీ విధానం)వ్యతిరేకంగా ఒక సమ్మిళిత ప్రాంతిక సంఘటన ఏర్పడుతున్నది. సోషలిస్టులు, కమ్యూనిస్టులు చిన్నచిన్న ధనికతీవ్రవాదులుసైతం, ఫేసిజాన్ని యుద్ధాలను ఎదు ర్కొంటానికి తీవ్రసన్నాహాలు చేస్తున్నారు. స్పెయిన్, ఫ్రాన్సులలోని "పాప్యులర్‌ఫ్రంటు" ప్రభుత్వాలు, ఫేసిజానికి వ్యతిరేకంగా యూరప్ అమెరికాలలో కమ్యూనిష్టులతో చేతుల కల్పవలెనని జరిగే తీవ్రప్ర బోధం, స్పెయిన్, చైనాల స్వాతంత్ర్యంకోసరం శ్రామి కవర్గంలోని ఐకమత్యత; ముస్సోలినీ, హిట్లర్ ప్రభు త్వాలలోనే రహస్యంగా 'విప్పురుగప్పినవిప్పు'లు మరొక నూతనవిప్లవాన్ని సూచిస్తున్నాయి. నాటి— నవంబరు విప్లవపాఠం ప్రపంచం ఇంకా నేర్చు కొంటున్నది.


బోల్షివిక్కులు మహత్తర విజయాన్ని సాధిం చారు. ఈవిజయంవల్ల—విప్లవంవల్ల మనం నేర్చుకొ నేది ఏమిటి? సంఘటన; ప్రజాసంఘటన; కార్మికకర్ష కుల/సమ్మిళిత సంఘటనతో విప్లవవిజయాన్ని పొం దారు నాటి రష్యాప్రజలు. నేడు స్పెయిన్ చీనా యుద్ధాలు చూశాక మనం చేయవలసిందేమిటి? సంయుక్త ప్రతిఘటన!! ఫేసిస్టు—యుద్ధవ్యతిరేక సంఘటన!!!

పాశ్చాత్య ప్రపంచం వీడి, ఒక సారిమన ప్రాచ్య దానిసదేశాల వంక చూద్దాం. చైనాలోని కార్మిక కర్ష కులు నవంబరు పతాకక్రింద చేరారు. కార్మిక కర్షక రాజ్యాన్ని—కొంతభాగంలో నెలకొల్పారు. సామ్రాజ్య వ్యతిరేకపోరాట దినాలలోని, ధనికులు, 'మంచి' భూస్వాములు, సైనికాధిపతులు భుజాలు భుజాలు రాసుకొని తిరిగినవారే, సమయం వచ్చేసరికి—ప్రజా విప్లవాన్ని అణచడానికి వెనుకంజవేయరని వారు తెలిసికొన్నారు. ప్రజలనుండి—కర్షకులనుండి కార్మిక వర్గాన్ని విడగొట్టినవాళ్లు—ధనాఢ్యులు జాతీయత అనేపేరిట తమమోసాన్ని సాగించుకోగలరు. అణచ బడిన దేశాలలో, ప్రజలమీద, భూస్వాముల, ధనా ఢ్యుల పలుకుబడి సన్నగిలిపోతున్నది. వాళ్ళకిరెండే మార్గాలున్నాయి. అందరికీ శత్రువగు సామ్రాజ్యవా దంతో పోరాడటానికి, ప్రజాసామాన్యంతో కలిసి రావాలి. లేదా ఒంటరిగా అణగి సర్వనాశనం కావాలి— ఇదీమనకు చైనావిప్లవం బోధిస్తున్నది. కమ్యూనిస్టు నాయకత్వంక్రింద చైనాకార్మికులు ప్రజాశత్రువులతో తీవ్రపోరాటం సాగించారు. సామ్రాజ్యవ్యతిరేక ప్రజా సంఘటన నిర్మించప్రయత్నించారు. చంగ్—కై—షేక్ తో సాగించిన విశ్రామంలేని పోరాట ఫలితంగా ఈనాడు, చైనాలోని ప్రజాశక్తులన్నీ సంఘటితమై, జపాన్ దాడిని అరికట్టుచున్నాయి. ఇక మన మాతృ దేశం—ఇండియా....

రష్యా నవంబరు విప్లవం మనజాతీయ పోరాటానికి క్రొత్త పంథా—క్రొత్త నినాదం — సూచిస్తున్నది. నవంబర్ పతాక—ఎర్రజెండా—వేలకొలది కార్మికులలో కర్షకులలో ప్రచారమయింది. పోరాటాలలో ప్రద ర్శనాలలో అది తలయెత్తుకొని ఎగురుతూఉంది. ఈ పతాకం సామ్రాజ్యవ్యతిరేక పోరాటానికి, ప్రజా స్వామ్యానికి—ప్రజాక్షేమానికి పాటుబడుతుంది. దాని ధ్యేయం సోషలిస్టు విప్లవం అయినా జాతీయ పతా కంతో చేదోడు వాదోడుగా నిల్చి సంపూర్ణ స్వాతం త్ర్యానికి, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పోరాడటంలో ఏమాత్రం వెనక్కి తగ్గదు.

ఇండియాలోని తీవ్రవాదులందరూ, సోషలిస్టులు, కమ్యూనిష్టులు, ట్రేడ్‌యూనియన్, కిసాన్‌నాయకులు, తీవ్ర కాంగ్రెసువాదులందరూ సోవియట్‌రష్యా విజ యాన్ని చూచి సంతసించుచున్నారు. వారందరు దాని ప్రధానధ్యేయంతో అంగీకరింపక పోవచ్చు. రష్యా శ్రామికవిజయ పోరాట అనుభవాలనే వారవలంబించక పోవచ్చు. కాని వారందరూ నూతన మార్గాన తప్పక కలవాలి. అతివాదశక్తుల ఐకమత్యమే నేడు హిందూ దేశానికి ముఖ్యకర్తవ్యం. తమ ప్రధాన కోర్కెలకు పౌరస్వత్వ హక్కులకు-స్వాతంత్ర్యానికి దైనందిన తీవ్ర గతి చెందుచున్న కార్మిక కర్షకపోరాటంతో సంయుక్త జాతీయపోరాటాన్ని మేళవించాలి.

ఈ ప్రధాన కర్తవ్యం నిర్వర్తించాలిసిన బాధ్యత కార్మికవర్గం పైననే ఉంది. గత పది సంవత్సరాలలో కార్మికవర్గం స్వతంత్రించి వ్యక్తిత్వాన్ని సంపాదించు



★ కారల్ మార్క్సు ★

కొంది, జాతీయపోరాటాన్ని తీవ్రపరచింది. నేడు మన్యా దేశమంతటా కార్మికుల, రైతుల, విద్యా ర్థుల సమ్మెలు కన్పించుచున్నాయి. ఒకవిప్లవ చిహ్నం ప్రగ్గోచర మౌతున్నది. ఇట్టిసమయంలో ఈ సంపర్కంలో ఐకమత్యత-ట్రేడ్‌యూనియన్‌లో సంఘీభావము—పారిశ్రామిక పోరాటాన్ని విశాలవం తంగాను, ఐకమత్యంగాను సాగించడం అవసరం. ఈ రాజకీయ పోరాటాన్ని జాతీయపోరాటంతో కల పాలి. జాతీయకాంగ్రెసును, స్వాతంత్ర్యంకొఱకు వెను కంజవేయని.తీవ్రపోరాటం సలిపే, సైనికపురోగామిగా మార్పుచేయాలి.

నవంబరు విప్లవంనుంచి మనంనేర్చుకున్న పాఠం ఈకర్తవ్యాలను పూర్తిచేయడానికే. స్వాతంత్ర్యశక్తుల సైన్యం రష్యావిప్లవంనుండి స్పెయిన్ కదనభూముల గుండా, చైనా యుద్ధరంగాలగుండా, సోవియట్ ఫ్యాక్టరీలు, పల్లెలగుండా ప్రపంచవిప్లవానికి నడుస్తు న్నది. అట నడిచే త్రోవలో రాళ్లు, ముళ్లు, పురుగులు పుట్టలు పడనేఉన్నాయి. అది భయంకరమైన—బాధా కరమైన మార్గమే. కాని దానికి రష్యానవంబర్ విప్లవ తార వెలుగుతూ మార్గదర్శకంగా ఉంది. ఆపథంలో అంతమవిజయం తప్పదు!

ఈనాడు— నవంబర్ విప్లవంసాగించిన లెనిన్ దినోత్సవాన—సోవియట్ యోధులకు మనం అర్పించే కానుకఏమిటి? ఆనందాశ్రువులు....హర్షధ్వానములు... జే జే లు....



★★ మాక్సిమ్ గోర్కీ ★★

అహింసావాదుల దౌర్జన్యం!

"బోల్షివిక్కుల గాంభీర్యం"

—oOo—

★ నంబూరి ప్రసాదరావు ★

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ సోషలిస్టుల అధికారంలో ఉన్నది. అగ్రస్థానమైన అల్లూరి సత్యనారాయణగారు కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో ప్రముఖస్థానమున నున్నారు. సెక్రటరీ గాగపాటి సత్యనారాయణగారు కాంగ్రెసు సెక్రటరీగాకపూర్వము సోషలిస్టుపార్టీ సెక్రటరీ. ఇట్టి సోషలిస్టులు అధికారంలోనికి వచ్చినతర్వాత ప. గో. జిల్లా కాం. కమిటీ ఎట్టి ప్రజాతంత్ర పద్ధతులపై నడుస్తోందో అందరికి తెలిసినవిషయమే. కాంగ్రెసులో ఎన్నికల చరిత్రలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన తూర్పుకృష్ణాతో ప. గో. జిల్లాను పోలిస్తే హిట్లరుజర్మనీలోని ఎన్నికలనాటకాన్ని ప్రజాస్వామిక సోవియటు యూనియను ఎన్నికలను పోల్చినట్లగుతుంది. తూర్పుకృష్ణాలోని నియోజక వర్గముల తారుమారు, పోలింగు స్టేషన్లను ప్రకటించకపోవటం, పార్టీ పక్షపాతులను ప్రిసైడింగు ఆఫీసర్లుగా వెయ్యటం, కంప్లెయింట్లను అంగీకరించకపోవటం, వాళ్ళ ఇష్టమొచ్చినట్లు ఇష్టముగానే ఓటర్లను మార్చటం, చేసిన అన్యాయ్యాలతో తృప్తిలేక పత్రికలలో బూతులను వెళ్ళగక్కటం ఇవన్నీ ప. గోదావరిలో ముందుకైనా గానరావు. రాష్ట్ర కాం॥ పెత్తందార్లు ఎంతైనా ప్రయత్నించారు తప్పుగొట్టడానికి - ఆఫీసుకు వచ్చిన బాలటు పెట్టెలను ఎందుకో పంపి సీళ్ళు వేయుచున్నారు, జిల్లాఎలక్షను ఆఫీసరు ఉండగానే జిల్లాకార్యవర్గసభ్యుడుకూడా కాని వారిని ఎలక్షను ఆఫీసరుగా వెయ్యటం పైకి అగ్గలపు ఓట్లు లెక్కించకుండా ఇవ్వటం, ఈవిధంగా సకలం అంతా పశ్చిమ కృష్ణాలో జారీచేసిన రాష్ట్ర కార్యదర్శిగారి ఉత్తరువులను రాష్ట్ర అధ్యక్షులు జారీచేసినవి తప్పనుట చాలా జరిగటం, ఇంకా తెరవెనుక ఎన్నెన్నో చేసారు. కాని ప్రయత్నాలు ఫలించలేదు నిత్య సత్యవ్రతులై, అహింసాత్మకులై, గాంధిమహాత్ముని అడుగుజాడల ననుసరించే వారమని బింకాలు కొట్టు తూర్పుకృష్ణా పెత్తందార్లు జరిపిన దౌర్జన్యాన్ని అసూయిత్వాన్ని మోసాన్ని దౌర్జన్యవాదులనీ, హింస్యాను సహాయులనీ పదేపదే పిల్వబడు సోషలిస్టులు తమ అధికారంలో ఉన్నజిల్లాలో చేయలేదు, చేయ తలపట్టలేదు. అహింసావాదులమని బింకాలుకొట్టు పెద్దలకు, ఈజిల్లా ఒక గుణపాఠం నేర్పగలదు.

జిల్లా ఆఫీసుచేసిన పని జాస్తే ఆశ్చర్యం గల్గుతుంది. ఏజిల్లాకాంగ్రెసు కమిటీకూడ చేయని పనిని ప. గో॥ చేయగల్గింది. ఏజిల్లాలోను ఓటర్లలిస్టును క్రిందిసంఘాలకు వుచితంగా ఇవ్వలేదు. తూర్పుకృష్ణాలో గుడివాడ తాలూకా కాంగ్రెసులిస్టు అడిగితే కాపికొక్కంటికి రు 63/-లు తీసుకొని ఇచ్చారు. కాని ప. గో॥ లో జిల్లా ఆఫీసు లిస్టులు తయారుచేసి ప్రతితాలూకా పట్టణకాంగ్రెసు కమిటీకి ఉచితంగా ఇచ్చింది. ఇంక నియోజక వర్గాలవిషయం. తూర్పుకృష్ణాలో శాఢ్వాగ్మియ బ్రహ్మగారి పరిశీలన క్రింద ఈ క్రిందివిధంగా నియోజకవర్గ విభజన జర్గింది.

1 వ నియోజకవర్గంలో మధ్యవున్న నాగాయలంకగ్రామమును, దివిసీమలోని అవనిగడ్డ కొత్తయడ్లలంక నేకర్లపాలెం, కొత్తపేట, రామచంద్రపురం గ్రామములను 40 మైళ్లదూరంలో వున్న గూడూరు, కంకాణిపాడు, చిన్నాపురం మున్నగు బందరుతాలూకా గ్రామాలతో కల్పినారు

కృష్ణానదికి ఉత్తరమున నున్న బొబ్బర్లంక, కొక్కిలిగడ్డ గ్రామములను, లంకగ్రామములగు అముదాలలంక ఆలపాటి గ్రామములను దివిసీమలోని తలగడదీవి, చల్లపల్లి, చివరను 11 గ్రామాలతో కల్పి 2 వ నియోజకవర్గాన్ని చేసారు.

4 వ నియోజకవర్గమున లోని ఘట్లపెనమర్రు, పెదపనగల్లులను మైలుదూరంలోని కార్లపూడిని దూరంగా ఉన్న ఘంటసాలతో కల్పి 3 వ నియోజకవర్గాన్ని చేసారు.

ఘంటసాలకు సమీపంలో ఉన్న వాజ మద్దిపట్ల తలకటూరు గ్రామములను 4 వ నియోజకవర్గంలో చేర్చారు.

గుడివాడ తాలూకాలోని కవుతరం గ్రామమును ప్రత్యేకంగా విడదీసి బందరుతాలూకాలోని దూరగ్రామములలో కలిపి 6 వ నియోజకవర్గాన్ని చేసారు.

930 ఓట్లుగల ముదినేపల్లి గ్రామమును వదులగొట్టి 560 ఓట్లను కైకలూరు తాలూకాలోని కానుకోల్లుతోను, తక్కినవి గుడివాడతాలూకాలోని చవుటపల్లిలోనూ కల్పి నియోజకవర్గాన్ని ఏర్పాటుచేసారు.

11 వ నియోజకవరానికి సమీపంలోఉన్న గుడివాడతాలూకాలోని వెన్ననపూడి, కౌతవరపల్లి, రామాపురం, ఇల పర్రు గ్రామములను 40 మైళ్లదూరంలోఉండి బందరుతోను కల్గివున్న కైకలూరు తాలూకాపల్లెవాడ, ఆలపాడు, కొల్లేటి కోటలతో కల్పి నియోజకవర్గాన్ని తయారుచేసారు.

ఈ నియోజకవర్గ విభజన రెండుసార్లు అఖిలభారతకాంగ్రెసు మహాసభకు అధ్యక్షుడుగా పోటీ చేసిన డా. పట్టాభి, ఆంధ్రరాష్ట్ర రాజకీయమహాసభలకధ్యక్షత వహించి గౌరవింపబడిన బ్రహ్మయ్యగార్ల జిల్లాయందే శాఢ్వాగ్మియ బ్రహ్మశ్రీ దుగ్గిరాల బలరామక్రిష్ణయ్యగారి నలహాపైననే జర్గింది! అహింస, సత్యము, ధర్మము, పోషింపబడ్డవి!

దీనికిపూర్తిగా విరుద్ధంగా పశ్చిమగోదావరి నియోజకవర్గ విభజనజర్గింది. ఏగ్రామము, ఏనియోజకవర్గము విడదీయబడలేదు. ఏఅభ్యర్థికోసము పక్షపాతం చూపించబడలేదు. ఎవ్వరివద్దనుండీ నియోజకవర్గముల విషయమై ఆక్షేపణరాలేదు.

ఇంక పోలింగు సెంటర్ల ఏర్పాట్లు.

తూర్పుకృష్ణాకార్యవర్గం 12 వ తేదీని సమావేశమైంది. దాంట్లోపోలింగు సెంటర్ల నేర్పాటుచేయలేదు. బహుశః ఓటర్లనుకావ్యాను చేసుకొనివచ్చిన పిమ్మట చేయదలచినారు కాబోలు. వెంటనే ప్రకటించవలెనని 18వ తే॥ కూడా టెలిగ్రాముకూడా ఇవ్వబడింది. కాని ఆప్రకటనను ఇట్టబాఖలా. చివరకు ది 22 న ప్రకటింపబడ్డది. కాని 22 న ప్రకటింపబడ్డ ప్రకటనపై 20 వ తేదీ ఉండుట, రెండవ విచిత్రం:

1 వ నియోజకవర్గంలో 378 ఓట్లువున్న పాలెముకు ఆ నియోజకవర్గానికి చివరనున్న 79 ఓట్ల తలగడదీవితోకల్పి, తలగడదీవిలో పోలింగు సెంటరును ఏర్పర్చారు.

(ఇంకా ఉంది)

★

నవరణ.

"నవశక్తి"లో నేను వ్రాసిన స్టేటుమెంటులో పొరపాటుగ ఒకటి ప్రకటించబడినది. హరిపురకాంగ్రెసు అభ్యర్థియగు శ్రీ. యల్. నరసింహారావుగారిని కొట్టబోయినారే గాని కొట్టలేదు. వేరొకరను శివాజీ అనే కుర్రవానిని కొట్టినారు

కె. వి. నాగార్జునరావు M.L.A

స్వీకారం

ఆధారములు

జనస్వామి కోదండశాస్త్రి.

సోవియట్ రష్యా, 1937 లో

(ఇంగ్లీషు)

W. P. L. P. House,

మద్రాసు

పత్రికలు

విజ్ఞానం.

రాజమండ్రి.

నవీనాంధ్ర

పెనుగొండ.

మాతృసేవ

విజయనగరం.

(6 వ పేజీ తరువాయి.)

గాను ఆంధ్రరాష్ట్రకార్యాలయమునకేగి డాక్టరుగారి దర్శనము చేసితిమి. శ్రీ డాక్టరుగారు విషయము సవిస్తరముగావిని, తీర్పుచదివి, తెల్లవారి ఈవిషయం యీవిషయమై మాట్లాడుతాను. శ్రీయుత బ్రహ్మయ్యగారిచే నిర్ణయింపబడిన ఎన్నికోద్యోగియగు శ్రీయుత కొల్లిపర సూరయ్యగారినికూడ రేపుఉదయమునకు నేను రమ్మనమనిచెప్పినానని చెప్పుమనిరి.

ఇది జరుగుచుండగనే శ్రీయుత బ్రహ్మయ్యగారు చికాగ్రమావస్థా సూరయ్యగారిక్కి వప్పగింతచేయవలసినదిగా బెజవాడకు తంతులు గొట్టినారు. ఎట్లయిననేమి మరల మేము తెల్లవారి వెళ్ళినాము. డాక్టరు యీవిధముగా పరిష్కారము వ్రాసినారు.

I

(1) కచేరినుంచి ఎన్నికలు ఆపవలసినదిగా తాకీదు వెళ్ళనపిమ్మట ఈదిగువ మూడుచూరల పోలింగులుమాత్రమే నిలచియున్నవి.

1 వల్లూరుపాలెం

2 ఓ్లేపాడు

3 కొణకంచి

(2) వల్లూరిపాలెంలో ఒకఅభ్యర్థి పైరాఖీను సమునవించి ఎన్నికలలో పాల్గొనలేదు. ఈ ఎన్నికలు తిరిగి జరుగుటకు ఉభయులు అంగీకరించినారు.

(3) కొణకంచిలో ఎన్నికలలో అభ్యర్థులు ఉభయులు పాల్గొన్నారు. దీనిని అంగీకరించుటకు ఉభయులు ఒప్పుకొన్నారు. దీనిని లెక్కపెట్టి బాపయ్యగారు డిక్లేరు చేయగలరు.

(4) వీరులపాడులో పోలింగు ఆఫీసరు పెట్టెలను వరాయపూరువెళ్లి ఓట్లు వేయించినారని ఆక్షేపణ చేయబడుచున్నది. దీని నిజానిజములు తెలిసిన పిమ్మట క్రొత్తఎన్నికలు జరుపవలెనా లేక ఎన్నిక తగాయిదా జరుప వలెనా అను విషయము నిర్ణయించబడును.

II

యింటులో నమోదు చేయబడిన నెంబర్లుగల ఓటర్లయొక్క పేర్లు మాత్రమే పట్టీలో నున్నవి. యింటిపేర్లు లేవు. గుర్తుకు వీలులేదు అని ఆక్షేపణ చేయబడుచున్నది లిస్టులో పేర్లు నమోదుఅయినవి. ఆక్షేపణ సబబుగాయున్నది. కాని ఈవిషయము పోలింగుఉద్యోగికి వదలివేసి ఈపట్టీలో వారిపేర్లు ఎందరు ఓటర్లుగా పరిగణించి వేరుగా పంపగోరబడుదురు.

III

బెజవాడ, నూజవీడు, బస్తీలఎన్నికలుజరుగువలసియున్నది. ఇది సంయుక్త నియోజకవర్గములుగ భావించవలెను. లోగడనే ఉభయులు అంగీకరించినారు.

ఈపైవిధమున ఎన్నికలుజరుపుటకు అంగీకరించడమైనది. ప్రాతఅభ్యర్థులతో ప్రాతఓటర్లపట్టీలప్రకారము ఎన్నికలు జరుపబడును. లోగడఎన్నికలకు ఏర్పాటుపబడిన ఎన్నిక ఆఫీసరు అప్పటిఎన్నికలకే ఏర్పడియున్నారు. ఈఎన్నికలకు ఎలక్షన్ఆఫీసరు తిరిగి నిర్ణయింపబడును.

యిది ఉభయపార్టీల రాజీపరిష్కారమో శ్రీయుత బ్రహ్మయ్యగారి తీర్పునకు రద్దుఉత్తరువో పాఠకులే తెలసికొనగలరు. యిందులో యేమయిన రాజీఅనేది యున్నయెడల శ్రీయుత బ్రహ్మయగారు స్టేఆర్డరు యిచ్చినపిమ్మట ఎన్నికలుజరిగిన వల్లూరుపాలెం, వీరులపాడు, కొణకంచి నియోజకవర్గములలో, యేవి మరల ఎన్నికలు జరుగవలసియుండుననేది మాత్రమే అయివున్నది.

పేట బాపయ్య

ప్రెసిడెంటు

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు

బెజవాడ నూజవీడు పట్టణ నియోజకవర్గపు హరిపుర కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు.

నూజవీడుపోలింగులో కాశేశ్వరరావు పార్టీవారి దుండగములు

బెజవాడ, నూజవీడు పట్టణని యోజకవర్గపు హరిపురకాంగ్రెసు ప్రతినిధుల యెన్నికల పోలింగు నేడు జరుగుచున్నది. నూజవీడు పోలింగు ఆఫీసరుగానున్న నూతల రామస్వామిగారు పోలింగు మొదటినుండి చివరవరకు చాలపక్షపాతముగ వర్తించిరి. పోలింగు బూతులోనికిని ఒకేతూరి అయిదారుగురు ఓటర్లను రానిచ్చి ఒకేసారి వారికి బాలటుపేపర్లు ఇచ్చుచుండుట వలన అయిదారుగురు ఒకేసారి, ఒకరినొకరు సంప్రదించుకొని మార్కుచేయుట, ఒక్కొటరు ఇంకొక ఓటరుచే పోలింగు బూతులోనే ఇన్ఫ్లుయన్స్ చేయబడుట మున్నగు అక్రమములు జరిగినవి. ఆఫీసరుగారు కన్నుల వప్పగించి ఊరకుండిరి. సోషలిస్టు ఏజంటు దీనిని అభ్జెక్టు చేసినా ఆఫీసరుగారు ఏమి మెదలలేదు. కాశేశ్వరరావు పార్టీవారు వారి అభ్యర్థులపేర్లతో వేసిన కరపత్రములను ఓటర్లు బూతులోనికి తీసికొనివెళ్ళి ఆపేర్లకు సరియగుపేర్లు బాలటుపేపరులో చూచి మార్కుచేయుచుండిరి. సోషలిస్టుఏజంటు దీనిని అభ్జెక్టు చేసెనుగాని ఆఫీసరుగారు సరకుచేయరైరి. ఇట్లు ఎన్నెన్నియో ఎలక్షనుపద్ధతులకు విరుద్ధములు, విపరీతమైనచర్యలు నేడు జరిగినవి. పోలింగుఆఫీసరు కేవలము కాశేశ్వరరావు పార్టీకి సంబంధించినవారుగనే యుండిరి. 'అచ్చన్న' అనుపేరుతోనున్న ఓటును 'అరుణాచలము' అను పేరుగలవానితో వేయించుట. "భైరవేశ్వరరావు" (ఉయ్యూరు యిస్టేటు మేనేజరు) గారికి నాఓటు ఇస్తానని ఒక ఓటరు అంటే. ఆఓటు కాశేశ్వరరావుగారికి ఆఫీసరుగారు మార్కుచేయుట, 'రామయ్యకు నాఓటు' అని ఇంకొక ఓటరంటే, రాములుగారికి మార్కుచేయుట మొదలగు తప్పిబ్బులు, తమాషాలు ఎన్నైనా ఆఫీసరుగారు చేసిరి. ఇంకా వయస్సులో తేడాలు, ఓటర్ల పేర్లలో భేదాలు, ఎన్నైనా ఉన్నవి. ఇవన్నీపోలింగు ఆఫీసరుగారు ఆమోదించినారు. ఈవిధంగా ఉదయంనుండి సాయంకాలమువరకు పోలింగు ఆఫీసుగది మార్కెటులాగ యున్నది.

అన్నిటికన్నా విచారకరమైనవిశేషము ఇంకొటి గలదు. గాంధిగారి అహింసాతత్వమును అనుసరిస్తున్నామని ఆడంబరములు పలుకుతూ హరిపురము కాంగ్రెసుకు ప్రతినిధిగావెళ్ళదలచిన కాశేశ్వరరావుగారిపార్టీ అభ్యర్థి మేకల రాములుగారు, కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమేడువెల్లంకి విశ్వేశ్వరరావుగారిని (సోషలిస్టుపార్టీ ఏజంటు) పోలింగుఆఫీసరుఎదుట అవమానించుట ఎంతమాత్రము సహింపరానిది. విశ్వేశ్వరరావుగారు, ఓటర్లు బూతులోనికి కాశేశ్వరరావుపార్టీ కరపత్రములను తీసికొనివెళ్ళుటను ఆక్షేపించుచుండగా మేకల రాములుగారు రేకలుపైపడు, 'నాపార్టీని గెలిపించుటకు నేను ఎట్టిపనినైనా చేస్తాను, పో,' అంటూ, విశ్వేశ్వరరావుగారి మొఖముమీద ఊసి, తోసివైచిరి. పోలింగు ఆఫీసరుగారు కన్నులు వప్పగించి చూచుచునే యుండిరిగాని మెదలలేదు. ఈకల్లోలము జరుగుచుండగా, కూనపురి సుబ్రహ్మణ్యం బి. ఎ, బి. యిడి., యర్రోజు మాధవాచార్యులు, బి. ఏ., (ఆనర్సు) విద్యార్థి, అయినాల సూర్యనారాయణమూర్తి, చలసాని రాజగోపాలంగార్లు దగ్గరనే యుండిరి. కాంగ్రెసుపేరు చెప్పుకొని. గాంధీశిష్యులమంటు గర్వించిపోతున్న కాంగ్రెసుపార్టీవారే ఇలాంటిదౌర్జన్యాలు దుండగాలు చేస్తున్నారు. దేశము. కాలము, ముందు ముందు వీరికేమిశిక్ష విధిస్తుందో చూదాలి.

నూజివీడు 10—1—38	}	చలసాని రాజగోపాలం, కృష్ణాజిల్లా యువజనసంఘ కార్యనిర్వాహక సభ్యుడు.

కాశేశ్వరరావుగారి అఘాయిత్యం

—oOo—

బెజవాడ కాంగ్రెస్ ఎన్నికలు

(కా|| సి. కె. యల్.)

పశ్చిమ కృష్ణాజిల్లాలో కాంగ్రెసుకమిటీ ఎన్నికలకు బెజవాడ ముఖ్యస్థానం వహించింది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుకమిటీ కార్యదర్శిగారు పశ్చిమకృష్ణాలో ఎక్కువమంది పోటీచేసుండా వచ్చారని భయపడ్డారు. సామ్యవాదులకు బెజవాడలో బలము వున్నదని పార్లమెంటరీ కార్యదర్శిఅయ్యదేవర కాళేశ్వరరావుగారు గుర్తించారు. వారిని కమిటీలోనికి రాకుండా చేయాలని పేపలేకుండా పత్రికలద్వారా, ఉత్తరాలద్వారా ప్రచారంజేసారు. సెలవతూడాపెట్టి బెజవాడ వచ్చి ప్రచారంజేయసాగారు. వాకరుదగ్గర జెప్పిన మాటలు ఇంకొకరిదగ్గర జెప్పలేదు. రైల్వేకార్మికుల వద్దకువచ్చి శ్రీయుత గిరిగారితోచెప్పి మీకు సౌకర్యాలు చేయిస్తామనియు, సోషలిస్టులు మంత్రివర్గము వారికి వ్యతిరేకులనియు, వారికి తగినఅవకాశం మివ్వటం లేదని ప్రచారంజేసారు. ఆంధ్రపత్రిక భవనంలో 9 వ తేదీన కొల్లిపర సూరయ్యగారు కాళేశ్వరరావు వర్గంవారు ఏవిధంగా అయితే గెలుస్తామని ప్లాన్లు వేయసాగారు. 17 వ వార్డు-రైల్వే కార్మికులను రెండుమైళ్ళ దూరంవెళ్ళి కొత్తపేటలో పోలింగు జేయమన్నారు. 22 వ వార్డువారిని రెండుమైళ్ళ దూరంలోవున్న దుర్గాకళామందిరం రమ్మన్నారు. పోలింగు ఆఫీసర్లను ఎవరుఎక్కువ అన్యాయము చేయగల్గుదురా అని ఆలోచించి జస్టిసుపార్టీ ప్రముఖులను కంట్రాక్టర్లను తీసుకొనివచ్చి తయారుజేసారు. రౌడీలను తీసుకొనివచ్చి, ధనసహాయంజేసి అన్నిటికి అంతే, తన్నులాటకుకూడా సిద్ధంగాఉండమని ప్రోత్సహించారు. సత్యం, అహింస అని ప్రచారంజేసి, సోషలిస్టుల దౌష్ట్యవాదులని గాంధీగారి శిష్యులగు కాళేశ్వరరావుగారు దౌష్ట్యమునకు తావిచ్చారు. గాంధీవాదంలో వారికికూడా నమ్మకంపోయింది కాబోలు! హృదయ పరివర్తనంమీద నమ్మకంపోయింది కాబోలు!

10వ తేది ఉదయం 7 గంటలకే పోలింగులు ప్రారంభమయినవి. వాలుపోస్టర్లు అంటించారు. గుఱ్ఱపుబండ్లు మోటారుకార్లు ఏర్పాటుజేసారు. ప్రతి పోలింగుదగ్గర కనీసము 100 మంది నైనా మనుష్యులను ఏర్పాటుజేసారు. 8 గంటలకల్లా పెట్టెలు నిండిపోయినయి. పోలింగు ఆఫీసర్లే కాగితాలు చించి కాళేశ్వరరావు వర్గంవారికి గుర్తుపెట్టివేసారు. నిజమైనవోటర్లు వెళ్ళితే, నీవోటువేసేసాము అని చెప్పసాగారు. పోలింగు ఆఫీసర్లు కాళేశ్వరావుగారికి వోట్లు యిస్తానంటే కాగితంయిచ్చేవారు. లేకపోతే నీపేరు యిచ్చుటలేదు అని జవాబు. బూతులుతిట్టడం, తన్నటానికి సిద్ధంకావటం ఆరంభించారు. ఒకపోలింగులో పేర్లు చెప్పాలన్నారు; మరో పోలింగులో కాగితాలు చూపించితేనే చాలు అన్నారు. ఇంకోపోలింగులో మనుష్యులేకపోయినా వోట్లు వేయసాగారు. సోషలిస్టులకు వోట్లు యివ్వమన్నవారిని తిట్టడం కొట్టడం సాగించారు.

ఇట్టి పరిస్థితులలో చాలామంది విద్యావంతులు కార్మికులు వోటుచేయ నిరాకరించారు. సోషలిస్టులు ఎన్నికలనుంచి ఉదయం 9 గంటలకు వుపసంహరించుకున్నారు. ఎచ్చట జూచినాయింత అన్యాయమాఅనేవారే, గాంధీగారి సత్యం అహింస ఎక్కడకు పోయిందిఅనేవారే. అధికారం కోసము ఏమిచేయుటకైనా వెనుదీయరని దృఢపరిచారు. మాతంత్రానికి, మాకు ఏక్కువ వోట్లువచ్చినయని గర్వించారు.

ఈ పనుల వలన కాంగ్రెసు ప్రతిష్ట ఎక్కువవుతుందా? సోషలిస్టులు కాంగ్రెసునునాశనముజేస్తున్నారా? కాదు. సోషలిస్టులు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ప్రజా వుద్యమము ద్వారా ఎదుర్కొనుంచేగాని మనదేశమున స్వాతంత్ర్యంరాదంటూంటే, కాంగ్రెసు మితవాదనాయకులు కాంగ్రెసును తప్పుడుమార్గాల తీసుకొని పోవుటకు వారి నాయకత్వం నిలబెట్టుకొనుటకు యీపనులు జేయుచున్నారు. వారు దౌష్ట్యము వుపయోగించి గెలిచిన తర్వాత సత్యం, అహింస, గాంధీగారి సూత్రాలు వప్పజెపుతారు. ఈరోజున బెజవాడలో ప్రజలంతా కాంగ్రెసు నాయకులు జేసినపనులకు అసంతృప్తి జెందారు. పార్లమెంటరీ కార్యదర్శిగారు దౌష్ట్యమునకు ప్రోత్సహించారని, రాజగోపాలాచారిగారికి, గాంధీగారికి, జవహర్‌లాల్‌గారికి తంతులుయిచ్చారు, కరపత్రాల ద్వారా ప్రచారంజేస్తూ వున్నారు. ఎన్నికలలో జరిగిన అన్యాయమును ప్రజలను ఆశ్చర్యపరచుచున్నది. ప్రభుత్వం యీనాయకుల చేతులోకివస్తె హిట్లరుప్రభుత్వంగా మారుతుందని భయపడు చున్నారు. బాటిల్‌వాలాగారు దౌష్ట్యమును పురిగొల్పుతూ వుపన్యాసం యిచ్చినందుకు 124 ఎ క్రింది శిక్షించిన రాజగోపాలాచారిగారు కాళేశ్వరావుగారు దౌర్జన్యమును పురిగొల్పి, అన్యాయంగా వారివర్గంవారి జయము చేకూర్చినందుకు ఏమిశిక్షించుతారు? లేక యిదే సత్యం అహింస అంటారా? పాపంవారిని శిక్షించేందుకు ఏ శెక్షనులేదు కాబోలు! ప్రజలు యిప్పటికైనా తెలుసుకొని కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడి, జాతీయఐక్యసంఘముగా మార్చుటకు ప్రయత్నించుతారని నమ్ముతాను.

మీ వార్తాపత్రికలు కేటలాగులు పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన లైను బ్లాకులు హాఫటోను బ్లాకులు మేముఆధునిక ఎలెక్ట్రిక్ యంత్రముల సహాయముతో చేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే బ్లాకుల చేయు పరిశ్రమాలయ మిదియొక్కటిమాత్రమే. ఆంధ్రులందరు ఆదరింప ప్రార్థితులు.

వివరముల ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,
ఫొటో ఆర్టిస్టులు లైన్ అండ్ హాఫటోన్

తమిళనాడు సోషలిస్టు సభ.

(5వ పేజీ తరువాయి)

లు, రైతుసేవకులు సూచించుచున్న సామ్రాజ్యవతికూల జాతీయసంయుక్త ప్రతిఘటన—యొక్క ఆవశ్యకతను గుర్తించునటుల చేయవా? మితవాదులు పునికొల్పుచున్నా. యునైటెట్ ఫ్రంటుదృష్టితో మెలగుచున్న నాయకులగు జయప్రకాశ నారాయణ, సహజానంద్ గారలను నేను అభినందించు చున్నాను. తీవ్రవాదుల మంతా వారిననుసరిద్దాం.

సత్యం—అహింస

ఈ విచారకమైన దోషారోపణలో ముఖ్యమైనది తీవ్రవాదులందరిపై 'దౌర్జన్యము ఆరోపించుట'. ఈ ఆరోపణ చాటుదెబ్బకొట్టుట వంటిదనుటకు నేను సందేహించను. వారు మనకార్యక్రమ, విధానాలను తీవ్రంగా విమర్శించ వచ్చును. కాని "కుక్కను పిచ్చదని పేరుపెట్టి ఉరితియ్యి" అను ఇంగ్లీషుసామెతను అహింసావాదు లవలంబించుట దురదృష్టము. మహాదేవిదేశాయిగారి, కార్మిక మంత్రి నందాగారిని చంపే ప్రయత్నాలు జరిగాయని హరిజన్‌లో వ్రాయుట, తరువాత అబద్ధమని నందాగారే ప్రకటించుట ఆలోచన లెటుల పరుగెత్తుచున్నాయో నిరూపించుతున్నాయి. పిఠాపురం రైతు కూటములను కాంగ్రెసు ఎన్నికలలో, జమీందారుల ఏనుగులచే త్రొక్కించుట: కృష్ణాజిల్లాలో రైతుప్రతినిధులపై దౌర్జన్యము గావించుట వింటున్నాము. పైగా 'సత్యం, అహింస' ఎల్లప్పుడు నాలుక చివరనుంచే యీ పెద్దలు మనపై దౌర్జన్యం పురికొల్పుచున్నా రారోపించు తున్నారు:

మంత్రివర్గాలమీద సోషలిస్టుల దృక్పథాన్ని వెల్లడించి ముగించుతాను. మంత్రిపదవుల స్వీకరణకు మేము వ్యతిరేకించినా, కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమానికి వ్యతిరేకులంకాము. కాంగ్రెసు ఒక తీర్మానికి వచ్చినప్పుడు దానికి మేమూ బద్ధులమే. మేము కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను అమలు జరపాలని మంత్రుల కోరుతాం. విరుద్ధంగా పోయినప్పుడు విమర్శించుతాం. ఆ సంఘము చక్కగా పనిచేయాలంటే, ఆసంఘ శ్రేయస్సుకొరకే విమర్శన అవసరం మనం జాతీయ ఐక్యసంఘటన విధానాన్ని నమ్ముచున్నాము. కాంగ్రెసు నాయకులు ఆవిధానం అవలంబించాలని కోరుచున్నాము. 'కాంగ్రెసును శుద్ధి చేయాలను స్వార్థపరులు' స్వాతంత్ర్యోద్యమ హితకరులు కాజాలరు.

తీవ్రవాదులలో చీలికలుండరాదు. తీవ్రవాదుల ఐక్యత యిపుడెంతేని అవసరం. సామ్రాజ్యవాదులు ఫెడరేషను అమలుజరుప జూస్తున్నారు. మనమంతా ఐక్యంగా స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించాలి. స్వరాజ్యం కావలసిన వారమందరము భుజంభుజం కలుపుదాం. సామ్రాజ్యవాదులు తమదలగంతో ప్రజల పౌరసత్వ హక్కులను హరించుచున్న యీరోజుల్లో వివాదాలతో కాలంబుచ్చకుండా మనం ఏకముఖాన ముందుకు నడుద్దాం.

ఫేసిస్టు, సామ్రాజ్యవాదుల విరంకుశత్వాన్ని ఎదుర్కొంటున్న—ఇపుడు ప్రజలందరికిచెందిన ప్రజాస్వామికాన్ని అమలు పెట్టుచున్న—సోవియట్ రష్యాకు ప్రపంచ కష్టజీవుల ఆదర్శానికి, జేజేలు చెప్పి ముగించుతాను.

విప్లవం వర్ధిల్లుగాక.

లెనిన్ దివసము

జనవరి 21

ప్రపంచములో మొదటిసారిగా రైతు కూలీల ప్రభుత్వాన్ని రష్యాలో స్థాపించిన మహా విప్లవ నాయకుడు లెనిన్ 1924 జనవరి 21 తారీఖున మరణించాడు. నేటికి 14 సంవత్సరము లయింది. ఈ 14 సంవత్సరాలలో రష్యాలోని రైతుల కూలీల ప్రభుత్వము, సోషలిస్టు ప్రభుత్వము, అత్యద్భుతంగా స్టాలిన్ నాయకత్వం క్రింద, అభివృద్ధి జెందింది. ప్రపంచములోని కష్టజీవులందరిని, అట్టి ప్రభుత్వాన్నే, సోవియటు సోషలిస్టు ప్రజాస్వామి కాన్నే ఏర్పరచుకోడానికి, ఇది ప్రోత్సాహ మిస్తూఉంది. ప్రపంచకష్టజీవులలను ముట్టిస్తూఉంది. ధనికుల, జమీందారుల ప్రభుత్వములను ప్రపంచములోని మిగిలిన దేశాల లన్నిటిలోను, దీనినొట్టడానికి కష్టజీవులంతా ప్రయత్నిస్తున్నారు. దీనికంతటికి కారణము అయిన సోవియటు రష్యానే నాశనము గావించాలని ఇంగ్లండు, జపాను, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రియా, హంగేరి, ప్రభుత్వాలన్నీ సమము కట్టుకున్నాయి. మొదటి ప్రయత్నంగా చైనా, స్పెయినులలో యుద్ధము సాగిస్తూఉన్నాయి. లెనిను దినోత్సవము జరుపుకునేటప్పుడు, ప్రపంచ కార్మిక కర్షకుల కష్టాలను పారద్రోలడానికి, పెట్టుబడిదారీ ప్రభుత్వాలుచేసే కుట్రలను ఎదుర్కోడానికి మా సంసిద్ధత తెలియ జేయడమే! ఈ సంసిద్ధత వలననే మనము కష్టజీవి పోరాటాన్ని మనస్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకపోతాము. 21 వ తారీఖు దేశమంతా బ్రహ్మాండమైన సభలు గావించి మన కృతజ్ఞతా భావాన్ని తెలుపుతాము

పి. సుందరయ్య.

సోవియటు యూనియను నిర్మాత యగు లెనిన్ గతించి నేటికి 14 సం|| లైనది. ఈ పదునాలుగు సంవత్సరములలోను ప్రపంచమందు అనేక అద్భుత సంఘటనలు జరిగినవి. కాని అన్నిటికంటె మహత్తరమైన, సంఘటన 3 నెలల క్రిందటనే జరిగిన సోవియటు యూనియన్ స్థాపన దినోత్సవమనగా అపూర్వమగు ఆర్థిక దుస్థితిలో పెట్టుబడిదారీ విధానము యొక్క నిరాశా స్థితి అన్నమాట. సోవియటు రష్యాలో సోషలిస్టు నిర్మాణాభివృద్ధి అన్నమాట. అబిసీనియా, బ్రెజిల్, పెరుగ్వే, స్పెయిన్, ఇండియా, పరిశ్రమదేశాలు, జపాన్-దాడాపు ప్రపంచమంతా యుద్ధ పిశాచగ్రస్తమయితే సోవియటు యూనియన్ మాత్రం ఏకైక మార్గంగా శాంతిరాజ్య స్థాపనకై ఒకమెట్టు మీదకు పోవడం అన్నమాట. దౌర్జన్యంగా జయించలేని పెట్టుబడిదారీ ప్రభుత్వాలు రహస్యంగా సోషలిస్టు ద్రోహులు చేయించు కుట్రల నిర్మూలనం అన్నమాట. ప్రపంచమందలి ఒకే ఒక నిజమైన ప్రజాస్వామ్య దేశస్థాపన యన్నమాట. కూలీరైతుల రాజ్యస్థాపన యన్నమాట. ఇట్టి సోవియటు యూనియను ప్రతిష్ఠాపనకై తన జీవితమంతా పాటుబడి, భవిష్యత్కమ్యూనిస్టు సమాజానికిపునాదివేసిన లెనిన్ ప్రపంచమందలి కష్టజీవులకెల్లరకు పూజనీయుడు. మార్క్సు సిద్ధాంతములు కాట్స్కీ, ప్లెఖనావ్, మొదలగు సంస్కరణ వాదుల చేతులలోపడి పెడద్రోవల పడుతూవుంటే వాటిని అనేక విధాల ఖండించి మార్క్సువాదమును సరిగా కాళ్ళపైనిలబెట్టిన పండితుడు. కార్మికుల కెల్లరకు వందనీయుడు, అట్టి మహామహుని దినోత్సవము ఈ నెల 21 వ తేదీన దేశమంతటను జరిపి వారి సందేశాన్ని ప్రజలందరకు విన్పించవలెనని హెచ్చరించుచున్నాను.

ఇట్లు
అల్లూరి సత్యనారాయణ
ఆంధ్రరాష్ట్ర యువజనసంఘ
ప్రధానకార్యదర్శి

స్వాతంత్రదినము

జనవరి 26

సంపూర్ణ స్వాతంత్ర్య దినము

స్వాతంత్రదినమున, 1930 జనవరి 26 వ తారీఖున లాహోరులో కాంగ్రెసు తీర్మాన మనుసరించిన స్వాతంత్ర్య ప్రతిజ్ఞను మరియొక పర్యాయము ప్రకటిస్తాము. జపిస్తాము. 1857 నుండి నేటివరకు మనము జరిపిన స్వాతంత్ర్య పోరాటాలను సింహావలోకనము గావిస్తాము. కాని అనుభవాలమీద నేడు మనలను మరింత బానిసలుగా చేయడానికి ఇంగ్లీషు ప్రభుత్వముచేసిన ఫెడరలు రాజ్యాంగవిధానాన్ని ఎదుర్కొంటాము. మనకు కావలసిన రాజ్యాంగవిధానాన్ని వయోపూర్ణవచ్చిన భారతప్రజలంతా ఎన్నుకొనిన కాన్‌స్టిట్యూయెంటు అస్సెంబ్లీ మూలంగా నిర్ణయించుకోడానికి పూనుకొంటాము. దానికి వ్యతిరేకులైన, స్వదేశ సంస్థానాధీశులను, ఇంగ్లీషు ప్రభుత్వంను మనము ధిక్కరింటాము. స్వాతంత్ర్యానికని పోరాడే మనలో కాంగ్రెసు సంస్థలో చీలికలు కలుగజేయడానికి బ్రిటిషు సామ్రాజ్యవాదులు గావించే ప్రయత్నాలు సాగనివ్వము. జాతీయ ఐక్యసంఘటనగా కాంగ్రెసును బలపరుస్తూ, స్వాతంత్ర్య పోరాటాన్ని నిరాఘాటంగా ముందుకు తీసుకపోడానికి ప్రతిజ్ఞ మరియొకమారు గైకొంటాము.

ఇట్లు
పి. సుందరయ్య
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ
ప్రధాన కార్యదర్శి

స్వాతంత్రదినోత్సవంపై నిషేధాన్ని తొలగించుట కాంగ్రెసు మంత్రివర్గానికి కీర్తిరేఖ. కాంగ్రెసు నాయకులలో చాలమంది మితవాదమార్గాన్ని అనుసరించపోవు ఈ దినాలలో ఈస్వాతంత్ర దినోత్సవమే మన ఆశాజ్యోతి. శాసన సభాసంరంభంలో మునిగివున్న మనం ఆనాడు ఒకసారి మహాధ్యేయాన్ని తలంచుకొందాము. సామ్రాజ్యవాద దౌష్ట్యాన్ని, మోసాన్ని గుర్తుకుతెచ్చుకుందాము. శీఘ్రంగా సులువుగా స్వాతంత్ర్యానికి గొనిపోవు కార్యక్రమాన్ని నిర్ణయించుకుందాము. స్వాతంత్ర్య సంపాదనార్థమై దేశీయులమందరమూ, పీడిత ప్రజాసామాన్యమంతయూ ఒకటేననీ జాతీయ ఐక్యసంఘటనము క్రిందనే అందరమూ నడచి సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని ఎదుర్కొని విజయము పొందువరకు విశ్రాంతి పొందమనీ ఏకాగ్రక్రమాన్ని ఏ ఎత్తులను అంగీకరించినా సర్వర సాతంత్ర్యసిద్ధి కొరకే ననీ మనమానాడు గుర్తుకు తెచ్చుకుందాము.

సోదరులారా! స్వాతంత్రదీక్షను గైకొనుడు. కాంగ్రెసును బలపర్చుడు, విరోధవర్గాన్ని తరుమకొట్టి సత్వరము రాజ్యస్థాపన చేయుటకై తగలిరండు.

స్వతంత్రభారతకు జై.

అల్లూరి సత్యనారాయణ

బీహారు దినము

జనవరి 23

ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘాధ్యక్షులగు గౌతు లచ్చన్నగారి సర్వసాధారణకార్యదర్శి గారు, ప్రధానకార్యదర్శి ఎన్. జి. రంగా వాసుదేవరావుగారును ఇట్లు వ్రాయుచున్నారు:-

దేశమంతటి ప్రజాసామాన్యంలో కదలిక గల్గింది. రైతులు, కూలీలు తమకష్టాల్ని, బాధలను గుర్తించి, వాటిని తొలగించుకొనుటకై సంఘములుగా ఏర్పడి తమహక్కులకొరకు పోరాడుట మొదలిడినారు. ప్రజాసామాన్యంలో ప్రబోధంకల్గింది. వారి ఉద్యమంలో నాయకత్వం వహించినవారు సర్వసాధారణంగా కాంగ్రెసులోని మితవాదుల కార్యక్రమములోని నిస్సారతను గుర్తెరిగి ప్రజాసామాన్యం పైపున కట్టి వారు కార్మిక, కర్షకుల హక్కులకొరకైన పోరాటమే స్వరాజ్యపోరాటమని గుర్తెరిగి సత్వర సంపూర్ణ స్వరాజ్యసిద్ధికై కాంగ్రెసు యొక్క కార్యక్రమంపై ప్రజాఉద్యమాన్ని నడుప పూనుకొన్నారు. ఈనూత్న పంథాకు ఎక్కువగా సోషలిస్టు ప్రాంతం తోడ్పడింది. కాబట్టి సహజంగా ప్రజాసామాన్యోద్యమానికి సోషలిస్టులే నాయకత్వం వహిస్తు వచ్చినారు.

జాతీయోద్యమ రూపమే దైన ఈ కూలీరైతుల పోరాటం స్వరాజ్యము కొరకు కాంగ్రెసు సల్పుతూవున్న పోరాటంలో మేళవించింది. కాంగ్రెసు ఉద్యమానికి అఖండమైన బలం చేకూరింది. బ్రిటీషుప్రభుత్వం యొక్క సహాయాన్నంతా గల్గిన జమీందార్లు గత ఎసంబ్లీ ఎన్నికలలో పల్లకిల్రిందుపైనది ఈప్రజాసామాన్య చైతన్యంవల్లనేనని, గుర్తించిన ప్రబోధమొందిన ప్రజాసామాన్యం జాతీయోద్యమానికి ఎంతబలాన్ని చేకూర్చినదీ తెలియగలదు. కాని కాంగ్రెసులోనే ఉంటూ ఉద్యమాన్నంతా తమనాయకత్వంక్రిందనే ఉంచుకొని స్వలాభాలకై పాటుపడు మితవాదులంతా ప్రజాసామాన్యంలో కల్గిన ఈ కదలికను చూసి బెదురుతూ దీని పెరుగుదలను అరికట్ట ప్రయత్నిస్తున్నారు. నేడు కాంగ్రెసులోను, కాంగ్రెసుబయటి ప్రజాఉద్యమంలోనూ కల్గుతూవున్న సంఘర్షణ దీని ఫలితమే.

ఇట్టి పరిస్థితులే బీహారులో కల్గినవి, బీహారు కాంగ్రెసు ధనవంతులచేతులలో నున్నదని జవహర్‌లాల్ నెహ్రూగారే 27—1—38న తెల్పియున్నాడు. క్రిందటిమాసములోనే కాంగ్రెసుమంత్రివర్గమున్ను, జమీందారులును ఒడంబడిక గావించుకొన్నారు. ఈ విధముగా కాంగ్రెసు మితవాదభూయిష్టమైయున్నా రైతు వుద్యమము స్వామిసహజానంద సరస్వతియొక్క తీవ్ర కృషిచే బలీయమై తమహక్కులకొరకు పోరాడుచు, స్వాతంత్ర్యోద్యమాన్ని ఇంకొక్క మెట్టుపైకెక్కించింది. జాతీయోద్యమం క్రొత్తకార్యక్రమాన్ని అనుసరించ మొదలిడింది. నాయకత్వం పైవర్గాలచేతుల్లోంచి జారిపో మొదలిడింది. కాబట్టి రైతుసంఘాలపై దాడి అచ్చటనే మొదలుపెట్టారు మితవాదులు. దీనికే దౌర్జన్యాన్ని బోధిస్తున్నారని, కాంగ్రెసును విమర్శిస్తున్నారని, రష్యనుల సహాయాన్ని పొందుచున్నారని ఈ ప్రజాసేవకులపై దుష్ప్రచారం మొదలిడారు.

ఈ మితవాదధోరణిని అరికట్టాలంటే ప్రజాసామాన్యానికి దీనిలో గల అర్థాన్ని తెలిపి, మితవాదులెన్ని అడ్డంకులుకల్గించినా ప్రజాఉద్యమాన్ని వృద్ధిపొందించు టేమార్గము. కాంగ్రెసు అంగీకరించిన సంఘస్వాతంత్ర్యాన్ని నిలబెట్టి, దీన్నిరక్షించుకొనర్చ మితవాదుల

(16 వ పేజీ చూడుము)

గుంతకల్లు రైల్వే కార్మికులు

వారి కష్టాలు:—

రైల్వేకార్మికుల కష్టాలు వర్ణనాతీతం గావున్నవి. వారి మొదలు పైఅధికారులు వినుపించుకొనుట లేదు. యింజన్ షెడ్డులో పనిచేయువారిలో చాలామంది స్వల్ప జీతగాండ్రు. వారికి ప్రమోషన్ విషయంలో అనేక అన్యాయాలు జరుగుచున్నవి. కాలు బాయ్సు—(call boys) 8 మంది వుంటే, అందులోయిద్దరిని ఆఫీసులో పనిచేయిస్తున్నారు. 15రోజులు నైటు డ్యూటీ చేయుచున్నారు. ఫిట్టరు కూలీలలో చాలామంది యింగ్లీషు చదువుకున్నారు. ముఖ్యమైనటువంటి, బాధ్యతగల పనులు చేయుచున్నారు. కాని వారికి ప్రావిడెంటు ఫండు లేదు. ప్రమోషన్లు, ఫైనలుసెట్టరు అప్రెంటీస్లుగా కొత్తవారిని తీసుకుంటూనే వున్నారు. యింజన్ క్లీనర్ల విషయం మరీ ఘోరముగావున్నది. డి.ఎల్.ఒ. గారు ఏర్పాటైన జిష్టుకుంటే వారి పెట్టెలు మోయాలి. వారు రోజుకు 8 గంటలు పనిచేయాలి. కాని వారి 12 గంటలు పనిచేసి కాలుబాయిగాను, లైటర్సుగా పని చేయిస్తున్నారు. ఇంక యింజనీరింగు డిపార్టుమెంటులో ఆర్టిజాన్ కూలీలకు (artisan coolies) బయట ఫూరువెళ్ళితే ఎలవెన్సు యివ్వరు. ఫాక్టరీ యాక్టు కూడా సక్రమముగా జరుప్పుటలేదు.

రైల్వేపనివారల సంఘము

ఈకష్టాలను తొలగించుకొనుటకు, తక్కువగంటలు పని, ఎక్కువజీతం సంపాదించుకొనుటకు పనిచేయుచున్న రైల్వేపనివారల సంఘముయొక్క శాఖ ఏర్పాటుచేయుటకు కే. యల్. నరసింహంగారు గుంతకల్లులో 15 రోజులున్నారు. 6 మీటింగులు ఏర్పాటుచేసారు. ఉద్యోగస్థులందరు తగిన ప్రోత్సాహం చూపించారు. వారు ఇతర కార్మికుల సహాయంతో బ్రాంచి ఏర్పాటు చేయ గలిగినారు. ఇప్పటికి షుమారు 100 మంది యూనియనులో సభ్యులుగా చేరినారు. వారికష్టములను నివారించుకొనుటకు ప్రయత్నం చేయుచున్నారు.

పోలీసువారి ప్రవర్తన

రైల్వేకార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకుంటే పోలీసువారు జోక్యం కలిగించుకొన్నారు. యూనియన్లో చేరేవారిని బెదిరించటం సాగించారు. కాన్ స్టేబుల్సును అడిగితే సర్కిల్ యిన్స్పెక్టరుగారు ఇట్లు చెప్పుచున్నారని తెలియచేసారు. కాంగ్రెసు ప్రభుత్వమున్నప్పటికి పోలీసువారు యీవిధంగ అనవసరమైన వాటిలో జోక్యం కలుగజేసుకుంటూ వున్నారంటే చాలా శోచనీయము.

బహిరంగసభ

7-1-38 తేదిన గుంతకల్లు రైల్వేకార్మికుల సభజరిగింది. దాదాపు 400 మందిదాకా హాజరైరి. జి. కృష్ణమూర్తిగారు, కే. యల్. నరసింహంగారు వుపన్యసించారు. కే. యల్. నరసింహంగారు సంఘములో జరుగుచున్న వర్గ పోరాటం గురించి, వడ్జ్వుడ్ కమిటీ రిపోర్టునుగురించి, ఫెడరల్ రైల్వేఅధారిటీ (Federal Railway authority) గురించి చెప్పారు. గ్యాంగు కూలీలకు, తదితర కార్మికులకు ప్రావిడెంటుఫండు, తగిన సెలవులు పాసులు యివ్వాలని తెలియచేసారు. పోలీసువారి చర్యను విమర్శించిరి. తరువాత జి. కృష్ణమూర్తిగారు శాసనసభలో కార్మికులకు అనుకూలముగా శాసనాలు చేయాలనియూ, అందుగాను కాంగ్రెసు పక్ష కమిటీ నిర్ణయించినప్రకారం నడుచు శాసనాలు చేయుటకు ప్రయత్నించెదనని చెప్పిరి. అఖిలభారత కార్మికుల ఫెడరేషను, రైల్వేబోర్డుతో సంబంధమునకు రెండుపాయలు కలసి వారి కష్టములను చెప్పెదమనియు, వాటి ఫలితాన, నూతన జీతాలపద్ధతి, పాతఉద్యోగస్థులకు అన్వయించతలేదనిరి. రైల్వే ఉద్యోగస్థులపాస్లు తగ్గించెదరు గనుక యిక్కడైన యూనియన్లో చేరి యూనియన్ద్వారా తగిన సౌకర్యములకొరకు ప్రయత్నించమని కోరిరి. ఇంగ్లండు కెనడా రైల్వేకార్మికులు అనుభవించుచున్న సౌకర్యములను గురించి చెప్పిరి. పోలీసువారిపై తగినచర్య తీసుకొనెదమనియు, చెప్పిరి. తరువాత యూనియన్ బ్రాంచి కార్యనిర్వాహక వర్గముయొక్క ఎన్నికలు జరిగెను.

కే. యల్. నరసింహంగారు, డి. రామకృష్ణారావు గారు, పాకాలా, ధర్మవరం, రేణిగుంటవెళ్ళి అచ్చటి రైల్వేకార్మికులను యూనియన్లో చేరవలసినదిగా కోరిరి. రైల్వేకార్మికుల కష్టాలు నివారించు కొనవలెనంటే అధికారులచేత ఏర్పాటు చేయబడిన స్టాఫ్కమిటీలు (Staff committee) లాభం లేదనియు, అట్టివి కార్మికులలో ఐక్యమత్యం చెడగొట్టుటకే ఏర్పాటు చేయబడెననియూ తెలియపరచిరి. వారువెళ్ళిన అన్ని చోట్లను కార్మికులు, ఉద్యోగస్థులు, యూనియన్లో చేరుటకు తగిన ఉత్సాహం చూపించిరి

(ఒక విలేఖరి.)

రైతు వారము

పి. సుందరయ్య

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము ఈ నెల 17వ తారీఖు మొదలు 24 వ తేదీవరకు రైతువారము జరుపవలెనని ప్రకటించినది. పార్టీసభ్యులందరు దీనిని గుర్తించి ఈవారాన్ని జయప్రదముగా సాగించటాని కృషిచేయాలి. రైతుసంఘాలలో పనిచేసే కాంగ్రెసువాదులపై, చర్యతీసుకోటానికి కాంగ్రెసులో కొంతమంది, కొన్ని కాంగ్రెసు సంఘాలు ప్రయత్నించుచున్నప్పుడు ఈ వారాన్ని మన మెంత జయప్రదంగా సాగిస్తామో అంత జయప్రదంగా మనమీ మితవాదుల సాగింపు దాడిని ఎదుర్కొనగలము.

18 వ తారీఖును జమీనురైతుదినంగ పరిగణించమనియు ఆంధ్రరాష్ట్రరైతుసంఘమువారు, మద్రాసు ప్రభుత్వముచే ఏర్పరచబడిన జమీనురైతు విచారణ సంఘమువారికి తాము గావించిన సూచనల బలపర్చమనియు ప్రకటించారు. జమిందారుల ఒత్తిడిమూలంగానే, మద్రాసులోని కాంగ్రెసు ప్రభుత్వము మొదట ప్రకటించిన ఋణవిమోచన బిల్లులో చాలా మార్పులు గావించి బిల్లుయొక్క లాభాలను చాలావరకు మంటు కలిపినది. మొదట బిల్లులోనే మార్పులు ఇంకను విశాలవంతముగ బిల్లును చేయుటకు కావలయునని రైతులు అనేక సభలలో ఆందోళన గావించినను దానిని లక్ష్యముచేయక కేవలము జమిందారులయొక్క షావుకార్లయొక్క వొత్తిడికి లొంగి కాంగ్రెసు మంత్రులు వెనక్కువెళ్ళారు. నిజంగా రైతులకు లాభకరమగురీతిని బిల్లును సవరించి చట్టము చేయుటకు రైతులు బ్రహ్మాండమగు ఊరేగింపులు చేయాలి. ఈ వారంలో ప్రతిరోజూ సాధ్యమైనన్ని స్థలాలలో సాధ్యమైనన్ని పర్యాయాలు సభలు ఏర్పాటుచేసి 24వ తారీఖు ప్రతిగ్రామమునుండి రైతుదండులు బయలుదేరి ఆయా తాలూకాకచ్చేరిలో వేలకొలదిగా గూడి తమకు కావలసిన కోర్కెలను అచ్చటి ఉద్యోగస్థుల ద్వారా ప్రభుత్వానికి తెలియచేయాలి.

జమిందారులు యీవిధంగా ప్రజాహక్కులకు వ్యతిరేకంగా పనిచేస్తూ వున్నప్పుడు తమక్రిందయున్న రైతులకు అనేక కష్టాలు యిబ్బందులు కలిగిస్తూ వున్నప్పుడు అచ్చటి రైతుల కష్టాలు పోగొట్టడానికి మనము ఆందోళనచేయాలనివుంటుంది, మన హక్కులకుకూడా అడ్డు తగులుతూవున్న జమిందారీ విధానమే ఉండకూడదని మనము ఆందోళనము చేయాలని వుంటుంది.

బీహారురాష్ట్రములో ఈ జమిందారుల వొత్తిడి మూలంగానే కాంగ్రెసు నాయకులు రైతులకు నష్టకరమగురీతిని వారితో ఒడంబడిక చేసుకున్నారు. ఈ వొడంబడిక రైతులు అంగీకరించటము లేదు. తమ సంఘాలద్వారా తమ కష్టాలన్నీ పోగొట్టమని కాంగ్రెసు మంత్రులను కోరుచున్నారు. ఆందోళనచేస్తూ వున్నారు. ప్రాతబాకీలకనిమ్ము, శిస్తుహాలాలను లాగుకొనడానికి జమిందారుల ఆటలను సాగనివ్వక తమ పొలాలను తామే సాగుచేసుకోడానికి మొదలు పెట్టుతున్నారు. కాంగ్రెసు నాయకులు, జమిందారులతో గావించుకొన్న ఒడంబడికకు వ్యతిరేకులైన కాంగ్రెసువాదులను కాంగ్రెసు సోషలిష్టులను, రాష్ట్రీయకాంగ్రెసు సంఘములోనికి రానివ్వకుండానికి, ఇప్పుడు అధికారములో వున్న కాంగ్రెసు మితవాదనాయకులు, తూర్పు కృష్ణా, జైఖవాదలో అన్యాయాలు దౌర్జన్యాలు చేశారు. రైతుల యీపోరాటాన్ని నడుపుతూవున్న రైతుసంఘాలను లేకుండచేయాలని, కాంగ్రెసువాదు లెవరూ ఈ రైతుసంఘాలలో ఉండకూడదని బీహారు రాష్ట్రసంఘము హెచ్చరించింది. దీనిని ఖండించుచూ బీహారుదినము జరుపవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు సోషలిష్టుపార్టీ తీర్మానించినది.

ఈ వారాన్ని జయప్రదంగా జరుపండి. రైతుల కష్టాలను పోగొట్టడానికి రైతుసంఘాలను స్థాపించవలసిన అవసరాన్ని ప్రకటించండి. రైతు సభలను స్థాపించటంద్వారానే కాంగ్రెసు బలపడుతుందని చాటండి. స్వాతంత్ర్యం త్వరగా వస్తుందని తెలియచేయండి.

రైతుసంఘాలకుజై! కాంగ్రెసు సంఘాలకుజై!!
స్వతంత్రభారత్కుజై!!!

రైతులకు హెచ్చరిక.

రైతు సంఘ సభ్యులను చేర్చుటకు గడువు ఇదివరలో ది 15-1-38 గా నిర్ణయించియున్నాము. కాని అఖిలభారతకిసానుసభ ది 31-1-38 వరకు సభ్యులను చేర్చుటకు గడువు నొసంగియున్నది. కాబట్టి ఈ క్రింది విధముగా కార్యక్రమమును ఏర్పాటు చేయడమైనది.

ది 31—1—38 సభ్యులను చేర్చుటకు గడువు

5—2—38 సభ్యుల లిస్టులు జిల్లారైతు సంఘ కార్యాలయమునకు చేర్పవలసిన గడవు.

10—2—38 రాష్ట్రకార్యాలయమునకు చేరవలసినగడువు.

అఖిలభారతకిసాన్ మహాసభకు ప్రతినిధులఎన్నికల తేదీల వివరములు ముందు ప్రకటించబడును. రైతులందరను వెంటనే సభ్యులుగాచేరి ఉద్యమమును బలపరచ హెచ్చరించుచున్నాను.

ఇట్లు
వలసాని వాసుదేవరావు.
ప్రధానకార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము

(13 వ పేజీ తరువాయి)

[illegible] ప్రకటించుట [illegible] దేశమందంతట [illegible] 30 వ తేదీని [illegible] దినముగా [illegible] కాంగ్రెసు సంఘ [illegible] పోరాటములో [illegible] ప్రజలు [illegible] అవకాశమి యున్నది. కాబట్టి ఈ 26.1.38 వ తేదీని [illegible] జరుపవలసిన కోరుచున్నాము.

ఇదే సందర్భములో [illegible] 17—24 [illegible] సంఘంవారు ఇచ్చిన [illegible] ఈ 18 వ జనవరి [illegible] యీ క్రింది [illegible] చున్నాము.

ఇట్లు
[illegible]
అధ్యక్షులు.
చలసాని వాసుదేవరావు.
ప్రధాన కార్యదర్శి.
ఆంధ్రరాష్ట్ర [illegible] సంఘము.

కాదంబి [illegible] ప్రెస్సు
ముగింపు

[illegible] 1-38 తేదిని కృష్ణాజిల్లా [illegible] కార్యక్రమములు [illegible] విద్యార్థులు [illegible] పత్రిక [illegible] ముగింపు చేయుచున్నాము.

ఇట్లు
[illegible]
కాదంబి, విద్యార్థిసంఘ కార్యదర్శి

పందలపాకలో [illegible]

పందలపాక [illegible] శ్రీమాన్ [illegible] 1-2-38 [illegible] వచ్చినందులకు [illegible] చుచున్నాము.

[illegible] పందలపాక [illegible] శ్రీరామ చంద్ర [illegible] మాలలకొట్టి [illegible] సంతోషము.

[illegible] నరసింహారావు

[illegible] కృష్ణా
[illegible]

ఈ 10 1-38 వ తేది [illegible] కృష్ణాజిల్లా కాంగ్రెస్సు [illegible] తీర్మానము.

[illegible] చున్నారు.

ప్రధానకార్యదర్శి.

పునాదిపాడు విద్యార్థి సంఘము.

ది. 10-1-38 వ [illegible] విద్యార్థుల [illegible] అంగీకరించిరి. విద్యార్థులలోని [illegible]

ది. 13-1-38 వ [illegible] విద్యార్థిసంఘము [illegible]

[illegible] గారి అధ్యక్షతన శ్రీ [illegible] గారు, [illegible] విద్యార్థి సంఘ [illegible] గురించి [illegible] ప్రసంగించిరి.

విద్యార్థి సంఘం.

జమీన్ రైతు మహాసభ
వెంకటగిరిలో 24.1.38.

అధ్యక్షులు:

"ప్రజావాణి" సంపాదకులు, [illegible] సభ్యులు,

శ్రీయుత

పుల్లెల శ్యామసుందరరావుగారు.

[illegible] జిల్లాలోని జమీన్ రైతుల [illegible] గురించి [illegible] రైతులెల్లరు విచ్చేయ ప్రార్థితులు

విచారము [illegible].

ఓ. వి. నారాయణరెడ్డి ఎం. ఎల్. ఏ. [illegible]
అధ్యక్షులు. కార్యదర్శి
వె. జి. జ. రైతుసంఘం

3 వ ఆదివెలమ సభ.

ఆహ్వాన సంఘ ఏర్పాట్లకు
నెల్లూరు లో
30—1—1937

నెల్లూరు [illegible] జిల్లాల ఆదివెలమ మహాసభ [illegible] ఏర్పాట్లు [illegible] 30-1-1938 ఆదివారం సాయంత్రము 3 గం॥కు నెల్లూరు [illegible] లో సభ జరుగును. ఈ రెండుజిల్లాల [illegible] విచ్చేయ ప్రార్థితులు.

నాటి చర్చనీయాంశములు.

(1) ఆహ్వాన సంఘం [illegible]
(2) [illegible] అధ్యక్షుని కార్యదర్శుల ఎన్నిక
(3) [illegible] తేది-స్థలం-అధ్యక్ష [illegible] ములు చేయుట.

[illegible] 1-1-38 } ఇట్లు
[illegible]

★ నవశక్తి. ★

సంవత్సర చందా	3—0—0
అర్ధ సంవత్సరం	1—10—0
విడి ప్రతి	అణా.

మేనేజర్. నవశక్తి—రాజమండ్రి

Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press, Rajahmundry.

END OF VOLUME